## తెలంగాణలో 427 పాజిటివ్ కేసులు




2లో..


# నేటిధాత్రి ®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ శనివారం 14-08-2021 సంపుటి : 17 సంచిక : 112 పేజీలు : 08 రూ|| 5.00


## ప్రత్యక్ష బోధనపై సీఏంకు నివేదిక



2లో..

# కాంగ్రెస్ గూటికే..నా!?

- ఈటెల భవిష్యత్తుపై రాజకీయ వర్గాల్లో జోరైన చర్చ?
- ఈటెల వ్యూహాత్మక నిర్ణయాలతో మొదలైన అనుమనాలు
- పార్టీలో ఉన్నా ..వ్యక్తిగత ప్రాచారానికే ప్రాధాన్యత
- భవిష్యత్తు రాజకీయాలపై ఈటెల అనుభవాల ప్రణాళిక
- రాజీనామ తరువాత కాంగ్రేస్ వైపు ఈటెల గురి..?
- రాజకీయ కల్పిత పరిస్థితులో భాజాపాలో చేరిక..?
- నేటికి కాంగ్రేస్ ప్రాధాన వర్గంతో ఈటెల సత్సంబంధాలు..?






కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888


**హైదారాబాద్ ,నేటిధాత్రి:** తన్నోడి నన్నోడినా, నన్నోడి తన్నోడినా..అన్నది ఇద్దరి మధ్య యుద్ధానికి చెందిన మాట కాని ..ఇక్కడ ఇద్దరూ ఒక్కరే. ..అది ఈటెలె? ఇది హుజూరాబాద్‌లో వినిపిస్తున్న కొత్త మాట. ఈ మాట ఎందుకు అనుకుంటున్నారంటే మహాభారతంలో ఇరువర్గాల యుద్ధం కురువంశనాశనానికే దారి తీసింది. ఇప్పుడు ఈటెల గెలిచానా,ఓడినా అంతకు తప్ప కొత్తగా ఏమీ వుండదన్న మాటే చెప్పుకుంటున్నారు. ఏ రకంగా చూసినా ఈటెల రాజకీయ భవిష్యత్తు కమలంలో వికసించేలా కనిపించడం లేదు. అందుకే మనసొప్పని మనిషి ఎలా వుంటాడు. మాటలు కటువుగా, చూపులు బిత్తరగా, నవ్వులు బేలగా వుంటాయంటారు. ఇవన్నీ ఈటెల ముఖకవలికలు చూస్తున్నవారికి అర్ధమౌతున్నాయని బిజేపి నేతలే అనుకుంటున్నారు.

### పార్టీలో ఉన్నా .. వ్యక్తిగత ప్రాచారానికే ప్రాదన్యత..

నువ్వు నేను ప్రేమ. నేను పువ్వు రాజకీయం. నేను నేనే...నాకు నేనే..నేనే నేను..నేనే పువ్వు. ఇప్పటికింతే...ఇదే ఈటెల స్వరంలో వినిపిస్తున్న మాట. ఎక్కడా ప్రధాని నరేంద్ర మోడీ మాట లేదు. రావడం లేదు. ఎక్కడా అమిషా ఊసు లేదు. పార్టీ ప్రయోజనం లేదు. ప్రభుత్వం గురించి చెప్పుకునేందుకు ఇష్టం లేదు. ఏం చెప్పినా పెరుగుతున్న ధరల గురించి చెప్పాలి. అందుకే నోరు విప్పాలి. అందుకే నేనంటే..నేనే...నాకు అన్యాయం జరిగిందన్నమాటే ...నేను చెప్పెదొక్కటే...ఇంతకు మించి ఈటెల మాట్లాడే పరిస్థితి లేదు. ఎన్ని ఊర్లు తిరిగినా, నిన్నటిదాక ఎంత పాదయాత్ర చేసినా, పొలాలు తిరిగినా చేప్పెదొక్కటే...నాకు అన్యాయం జరిగింది. ఇంతకు మించి మాట్లాడే శక్తి కూడా ఈటెలకు లేకుండా పోతోంది.

### ఇంటింటి ప్రచారానికి

అవును..వున్న ఫలంగా ఏకబిగిన యాభైవేల గడియారాలు సరఫరా చేయడమే కష్టం. అందులో ఈటెల ఫోటో, పక్కన పువ్వుకు ఓటన్న మాట ఎలా వచ్చాయి. అంటే ఈటెల తాను ఎంతో వ్యూహాత్మంగా అడుగులేస్తున్నానని అనుకున్నాడే గాని, తప్పుమీద తప్పు చేస్తూపోతున్నానని అనుకోలేదని తెలుస్తోంది. నేను ఎప్పుడో ధనవంతుణ్ణి అని ఈటెల పదేపదే చెప్పుకుంటున్నారు. కాదని ఎవరూ అన లేదు. అంత ధనవంతుడికి పేదల భూములు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రమే తెలంగాణ సమాజం చర్చించుకుంటోంది. అంతే గాని ఈటెల ఎందుకు ధనవంతుడయ్యాడని అడగడం లేదు. ఈ లాజిక్ ఈటెల మిస్ అవుతున్నాడు.

### భవిష్యత్తు ,వర్తమానాల మధ్య..

నాయకుడు కలలు కనాలి. వాటిని సాకారం చేసుకోవాలి. ప్రతి వ్యక్తికి వుంటే లక్ష్యాలు కామన్. కాదని ఎవరూ అనాల్సిన పనిలేదు. కాని అనువుగాని చోట అనడమే చేటుకొస్తుందన్న సంగతి తెలియదా? తెలంగాణ రాష్ట్ర సమితి అన్నది ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీ. పొరుగున వున్న తమిళనాడులోని డిఎంకే వ్యవస్థాపకుడు కరునానిధికి ఇద్దరు కొడుకులు. ఒకరు ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్, మరోకరు అళగిరి. కాని అళగిరి కూడా ఎంతో నాయకత్వ పటిమ వున్నవారే. కాని కరుణానిధే స్వయంగా తన వారసుడు స్టాలిన్ అని ప్రకటించారు. కుటుంబంలోనే ఇద్దరిలో ఒక్కరికే అవకాశం వస్తుంది. అలాంటిది తెరాసలో నేను ముఖ్యమంత్రి కావాలనుకోవడం తన రాజకీయ పునాదులు తానే పెకిలించుకోవడమౌతుందని ఈటెల తెలుసుకోలేకపోయారా?

### తనకు భయపడుతున్నారని అనుకున్నాడేమో?

నిజంగానే రెండోసారి కొంత కాలం పాటు ఈటెలను దూరం పెట్టిన ముఖ్యమంత్రి కేసిఆర్ తిరిగి మంత్రివర్గంలోకి తీసుకోవడంతో తనంటే ముఖ్యమంత్రి కేసిఆర్ భయపడుతున్నాడన్న భావనకు వచ్చినట్లున్నాడట. అందుకే తనకు మంత్రి పదవి ఎవరో పెట్టిన బిక్ష కాదు...అంటూ ఈటెల మొదలుపెట్టారు. అది అక్కడితో ఆగక గులాబీకి తాను ఓనర్నే అన్నారు. ఇక ప్రభుత్వం విషయంలో పరిగలేరుకుంటే బాగు పడమన్నారు. కొన్ని పథకాలపై కొత్త భాష్యాలు చెప్పారు. అయినా అప్పటికీ ముఖ్యమంత్రి కేసిఆర్ భరిస్తూనే వచ్చారన్నది తెరాసలో అనుకునే మాట. తెరాస అధికారంలోకి వచ్చాక కొంత కాలం బాగానే వున్న ఈటెల తర్వాత కాలంలో తనకు అధిక ప్రాధాన్యత కావాలన్న ధోరణిని ప్రదర్శించడం మొదలైందని, ఎవరెవరు కాస్త అసంతృప్తులుగా వున్నారో వారిని ఒక గొడుకు కిందకు తెచ్చుకోవాలనుకున్నారు. అది కాస్త శృతిమించి పాకాన పడింది. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత అది కాస్త తారాస్థాయికి చేరింది. అదే ఈటెల కొంప ముంచింది. దేనికైనా ఓపిక అవసరం. లేకుంటే వ్యూహం అవసరం. కాని ఈ రెండూ లేకుండా గుడ్డిగా పెత్తనం చేయాలని చూడడమే అతివిశ్వాసానికి నిదర్శనం.

### కాంగ్రెస్ కోవర్టు ఈటెల అన్నది తేలిపోయిట్లు కాదా?

కూర్చున్న కొమ్మను నరుక్కున్న ఈటెలకు ఇప్పుడు జ్ఞానోదయం అయినా, జరగాల్సిందంతా జరిగిపోయింది. దిద్దుకోలేని తప్పు చేసుకున్నట్లైంది. తెరాసలో గత ఎన్నికల్లో తనను ఓడించడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశారంటూ, మాట్లాడుతున్న ఈటెల రాజేందర్, తెరాసలో వుంటూ పదవులు అనుభవిస్తూ, అంత్యంత ప్రాధానత్యను కోరుకుంటూనే, పార్టీని చీల్చే కుట్ర చేస్తున్నా చేతులు ముడుచుకొని చూస్తుంటారా? దీన్ని ఏం తెలివి అంటారు? రాజేందర్ అని పార్టీ నాయకులు

2లో..

## సీఎంను కలిసిన గెల్లు శ్రీనివాస్



**డెస్క్,నేటిధాత్రి:** హుజూరాబాద్ టీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుకు టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ ను కలిసిన ఆయన.. పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, సోమ వారం నాటి హుజూ రాబాద్ సభలో గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసీఆర్ పరిచయం చేయనున్నారు. దళితబంధు ప్రారంభ సమావేశంలోనే ఈ సన్నివేశం చోటుచేసు కోను న్నది.ఇదిలా ఉండగా,హుజూరాబాద్ సభకు ఏర్పాట్లన్నీ దాదాపు పూర్తయ్యా యి. గురువారమే సభ ప్రాంగణాన్ని ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రా వు పరిశీలించారు. వేదిక ప్రకృతి వైపరీ త్యాలను తట్టుకొనేలా జర్మన్ టెక్నాలజీతో సిద్ధం చేస్తున్నారు.

## ఓటుకు నోటు కేసులో విచారణకు హాజరైన రేవంత్



**హైదరాబాద్,నేటిధాత్రి:** ఓటుకు నోటు కేసులో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యారు. ఆయనతోపాటు ఉదయ్‌సింహా, సెబాస్టియన్ హాజరయ్యారు. కాగా ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి పలువురు సాక్షుల వాంగ్మూలాన్ని న్యాయస్థానం నమోదు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి పీఏ సైదయ్య, వేం నరేందర్‌రెడ్డి కుమారుడు కృష్ణ కీర్తన్‌రెడ్డిల వాంగ్మూలాలను ఏసీబీ ప్రత్యేక కోర్టు గురువారం నమోదు చేసింది. నరేందర్‌రెడ్డి బంధువుతోపాటు మరొకరు గురువారం విచారణకు హాజరయ్యారు. వారి వాంగ్మూలాలను కోర్టు నమోదు చేసింది.

## వ్యాక్సిన్ మిక్సింగ్ విధానంపై అధ్యాయనం



**దిల్లీ,నేటిధాత్రి:** వేర్వేరు సంస్థలు అభివృద్ధి చేసిన కరోనా వ్యాక్సిన్‌లను మిక్సింగ్ విధానంలో ఇవ్వడంపై ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో భారత్‌లోనూ కొవిషీల్డ్, కొవాగ్జిన్ డోసులను మిశ్రమ పద్ధతిలో ఇచ్చే విధానంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే వీటి అధ్యయనానికి కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ ఆమోదం కూడా వేసింది. ఈ నేపథ్యంలో భారత్‌లో కొవిషీల్డ్ తయారు చేస్తోన్న సీరం ఇన్‌స్టిట్యూట్ అధినేత వ్యాక్సిన్ మిక్సింగ్‌పై స్పందించారు. వేర్వేరు వ్యాక్సిన్‌లను కలిపి ఇచ్చే విధానం సరైంది కాదని స్పష్టం చేశారు. వీటి వల్ల తయారీ సంస్థల మధ్య ఆరోపణలకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. వ్యాక్సిన్ డోసులను మిశ్రమ పద్ధతిలో ఇచ్చే అవసరం లేదని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సైరస్ పూనావాలా పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఒక వేళ ఏదైనా తప్పు జరిగితే వ్యాక్సిన్ తయారీ

2లో..

## బండి పాదయాత్ర పేరు ఖరారు

### నోటిఫికేషన్ తర్వాతే హుజూరబాద్‌లో పాదయాత్ర



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర పేరు ఖరారైంది. 'తెలంగాణ ప్రజా సంగ్రామ యాత్ర' గా కమలదళం ఖరారు చేసింది. మరికాసేపట్లో నగరంలోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద అధికారికంగా బీజేపీ నేతలు ప్రకటించనున్నారు. అయితే.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాకే హుజూరాబాద్ నియోజకవర్గంలో సంజయ్ పాదయాత్ర చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. వారం రోజుల పాటు ఆయన అక్కడ పర్యటిస్తారని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 24న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి సంజయ్

2లో..

# కరోనా మృత్యుఘంటికలు



**డెస్క్, నేటిధాత్రి:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ మృత్యుఘంటికలు మోగిస్తోంది. వ్యాక్సినేషన్ కొనసాగుతున్నా వైరస్ ఉద్ధృతి మాత్రం ఆగడంలేదు. గడిచిన 24గంటల వ్యవధిలో అన్ని దేశాల్లో కలిపి దాదాపు 10వేల మందికి పైగా మృత్యువాతపడగా.. 7లక్షల మందికి ఈ మహమ్మారి సోకింది. అమెరికా, బ్రిటన్, ఇరాన్ సహా పలు దేశాల్లో ఈ వైరస్ ఉద్ధృతి ఆందోళనకరంగా మారుతోంది. ఒక్క అమెరికాలోనే నిన్న దాదాపు 1.16 లక్షల కేసులు, 614 మరణాలు నమోదు కాగా.. ఇరాన్‌లో 39వేలకు పైగా కేసులు, 568 మరణాలు వెలుగుచూశాయి. ఇకపోతే, బ్రిటన్‌లోనూ దాదాపు 33వేల మందికి కొవిడ్ సోకింది. జులై 23 తర్వాత తొలిసారి నమోదైన అత్యధిక కేసులు ఇవేనని అక్కడి వైద్యాధికారులు పేర్కొంటున్నారు. జాన్‌హాప్‌కిన్స్ విశ్వవిద్యాలయం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ 20,54,62,557 మందికి వైరస్ సోకగా.. 43,35,111మంది ప్రాణాలు కోల్పోయారు. మొత్తం కేసుల్లో 18.5కోట్ల మందికి పైగా కోలుకున్నారు.మరోవైపు, డెల్టా వేరియంట్ విజృంభణ కారణంగానే తమ దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్నట్టు బ్రిటన్ వైద్యాధికారులు చెబుతున్నారు. ఆ దేశంలో ప్రస్తుతం 60శాతం మంది వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకోగా.. మిగిలిన వారికి వీలైనంత త్వరగా వ్యాక్సిన్ అందించాలని వైద్యరంగ నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు, ఆస్ట్రేలియాలోనూ కరోనా కేసులు పెరుగుతుండటంతో సిడ్నీలో లాక్‌డౌన్ అమలుచేస్తున్నారు. కరోనా

## చనిపోయిన వ్యక్తిని బతికిస్తానంటూ పూజలు

- ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జగిత్యాల జిల్లాలో ఘటన



జగిత్యాల,నేటిధాత్రి: ప్రపంచమంతా గ్లోబల్ విలేజ్‌గా మారినా .. కొందరు మూఢ నమ్మకాలపై అపోహలు మాత్రం వీడటం లేదు. చనిపోయిన వ్యక్తిని బతికిస్తానంటూ శవం దగ్గర పూజలు చేసిన ఘటన జగిత్యాల టీఆర్ నగర్‌లో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్‌లో ఓర్సు రమేష్ మృతి

2లో..

## దండోరా సభాస్థలి మార్పు



**హైదారాబాద్,నేటిధాత్రి:** ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభ విజయవంతం కావడంతో రెట్టింపు ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ ఇబ్రహీంపట్నంలో మరో సభ నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ఇబ్రహీంపట్నంలో ఈనెల 18న నిర్వహించనున్న ఈ సభ

2లో..

## భద్రకాళి ఆలయ అభివృద్ధికి చేయూత



2లో..

**వరంగల్ ,నేటిధాత్రి:** భద్రకాళి ఆలయ మాడ వీధుల నిర్మాణానికి తన వంతు చేయూత అందిస్తానని టీఆర్ఎస్ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ, వరగల్ జిల్లాల్లో ఎంపీ పర్యటించారు. భద్రకాళి ఆలయంలో అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఎంపీ వేద పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. భద్రకాళి దేవస్థానంలో మాడ వీధుల గురించి పండితులతో చర్చించారు. అనంతరం ఖిలావరంగల్ లోని స్వయంభూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖుష్ మహల్‌లో పర్యటించి నిర్మాణ ప్రాముఖ్యాన్ని గైడ్ ద్వారా తెలుసుకున్నారు. 50 వ డివిజన్ విద్యుత్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన

- ఏంపి జోగినపల్లి సంతోష్ కూమార్
- శుక్రవారం వరంగల్ పర్యటనలో వేల్లడి
- పలు కార్యక్రమాల్లో పాల్గోన్న ఏంపి
- ఘన స్వాగతం పలికిన జిల్లాప్రజాప్రతినిధులు

# కాంగ్రెస్ గూటికే..నా!?

మొదటిపేజి తరువాయి

ఇప్పటికే నిలదీస్తున్నారు. అంటే తాను ఇతర పార్టీలతో, ముఖ్యంగా కాంగ్రెస్‌తో టచ్‌లో వుంటూ, ప్రభుత్వంలో జరుగుతున్న విషయాలు బైటకు పొక్కెలా చేసిన సంగతి తేలడంతో దిక్కు తోచక, మాటలు ఎత్తుకున్నట్లు కాలేదా? గతంలోనే ఓసారి రెవిన్యూ అసోసియేషన్ అధికారితో రహస్య మంతనాలు జరిపినట్లు, ప్రభుత్వం తేనున్న కొత్త రెవిన్యూ చట్టంపై వారికి లీకులిచ్చే కార్యక్రమం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి నిజం కాదా? దానిపై వివరణలు ఇచ్చుకున్నది నిజం కాదా?

### 2018లోనే కాంగ్రెస్ వైపు చూపు?

గత ఎన్నికల ముందు తనకు అనుకూలమైన ఓ నేత పిపిసి అవుతాడని ఎంతో నమ్మకంతో తెరాసలో ఏదో అలజడి కోసం ప్రయత్నం చేసి, అనుకున్నది జరగక్కపోయే సరికి తన నిర్ణయం మానుకున్నట్లు కూడా ఆరోపణలున్న సంగతి లోకానికి తెలియదా? అని తెరాస ప్రశ్నిస్తోంది. అందుకే కౌషిక్‌రెడ్డి లాంటినాయకులకు కాంగ్రెస్‌లో చోటు లేకుండా చూడాలనుకున్నప్పుడు, ఒక నాయకుడుగా తన భవిష్యత్తుకోసం తెరాసవైపు చూడడం తప్పెలా అవుతుంది.

### ఈటెల సూచించిన వ్యక్తికే కాంగ్రెస్‌లో టికెట్టా?

ఎంత లోపాయి కారి ఒప్పందం లేకుంటే, భవిష్యత్తు కాంగ్రెస్‌లో అన్న మాట ఇవ్వకుండా వుండి వుంటే, కాంగ్రెస్ ఎందుకు అభ్యర్థిని ప్రకటించడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. తెరాస కూడా తన అభ్యర్ధిని ప్రకటించినా, కాంగ్రెస్ ఇంకా దోబూచులాడుతుందంటే అర్ధమేమిటని అందరూ అనుకుంటున్నారు. ఇదంతా ఓ సామాజక వర్గ కూర్పు రాజకీయంలో భాగమే అని అంటున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఓ కొత్త ఎత్తుగడను తెరమీదకు తెచ్చి, ఆదివాసి, గిరిజన ఆత్మగౌరవ దండోరా కార్యక్రమాన్ని ముందేసుకున్నది. దాంతో తమకు హుజూరాబాద్ ఉప ఎన్నికతో పనిలేదని చెప్పకనే చెబుతోంది. పరోక్షంగా ఈటెలకు మద్దతును అందిస్తోందన్న ఆరోపణలున్నాయి. నిజం చెప్పాలంటే ఈటెల రాజేందర్ ఆత్మాభిమానం ఇప్పుడు తాకట్టు పెట్టుకుంటున్నారు. ఆత్మ ద్రోహం చేసుకుంటున్నారన్న సానుభూతి కల్గుతోంది. అమిత్‌షా హైదరాబాద్ వచ్చినా ఐదు నిమిషాలు కూడా సమయం ఇవ్వలేదు. అంటే ఎంత బిజీ నాయకులైనా, ఎన్నికల వేళ కనీసం ఎయిర్‌పోర్టులో కూడా సమీక్ష సమావేశాలు నిర్వహించిన సందర్భాలు గతంలో అనేకం చూశాం. ఇంకా చెప్పాలంటే కొన్ని సార్లు పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశాలు గతంలో ఎక్కువగా ఎయిర్‌పోర్టుల్లోనే జరిగేవంటారు. ముఖ్యమైన అంశాలన్నీ ఎయిర్‌పోర్టుల్లోనే తేల్చేవారట. మరి అలాంటిది రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజూరాబాద్ ఉప ఎన్నికను కేంద్ర మంత్రి అమిత్‌షా పెద్ద సీరియస్‌గా తీసుకునే అవకాశం లేదని తేలిపోయిందా? అన్న అనుమానం కల్గకమానదు. కనీసం ఈటెలను రప్పించుకొని ఆశీర్వాదం కూడా ఇవ్వలేదు. డిల్లీకి వెళ్లినప్పుడు కూడా ఈటెలకు అప్పాయింటు మెంటు లేదు. ఇదీ వరస.

# బండి పాదయాత్ర పేరు ఖరారు

మొదటిపేజి తరువాయి

పాదయాత్ర ప్రారంభించనున్న సంగతి తెలిసిందే.

### పాదయాత్ర ఇలా..!

తొలిదశలో సుమారు రెండు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. తొలి రోజున పాదయాత్ర మెహదీపట్నం మీదుగా షేక్‌పేటకు చేరుకుంటుంది. మరుసటి రోజు ఉదయం గోల్కొండ కోట వద్ద జరిగే సభలో సంజయ్ పాల్గొంటారు. చేవెళ్ల, మన్నెగూడ, వికారాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేట ద్వారా మెదక్ చేరుకుంటారు. ప్రతిపాదిత రూట్‌మ్యాప్ హుజూరాబాద్ ఎన్నికల షెడ్యూల్ వెలువడే వరకు కొనసాగుతుందని, షెడ్యూల్ విడుదలయ్యాక అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటారని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. మరోవైపు, సంజయ్ పాదయాత్ర విజయవంతానికి పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని కీలక బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లిపోయాయి. పాదయాత్రను విజయవంతం చేసేందుకు ఇప్పటికే 30 నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేశారు.

# వ్యాక్సిన్ మిక్సింగ్ విధానంపై అధ్యాయనం

మొదటిపేజి తరువాయి

సంస్థల మధ్య నిందారోపణలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రయోగ దశల్లో వీటిపై పూర్తి స్థాయిలో అధ్యయనాలు జరగలేదనే విషయాన్ని పూనావాలా గుర్తుచేశారు. పుణెలోని తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సైరన్ పూనావాలా ఈ విధంగా స్పందించారు.దేశంలో కరోనా వ్యాక్సిన్ పంపిణీ వేగంగా సాగుతున్న సమయంలో వ్యాక్సిన్ మిక్సింగ్‌పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. వ్యాక్సిన్ మిక్సింగ్ వల్ల ఎటువంటి ప్రమాదం లేదని ఇది సురక్షితమేనని భారత వైద్య పరిశోధనా మండలి వెల్లడించింది. అంతేకాకుండా ఒకే వ్యక్తికి కొవిషీల్డ్, కొవాగ్జిన్ రెండు ఒకే డోసుల కంటే వేర్వేరు డోసులను ఇవ్వడం వల్ల అధిక రోగనిరోధక ప్రతిస్పందనలు కనిపించాయని తెలిపింది. ఈ విధానంపై 300 మంది వాలంటీర్లపై వెల్లూర్‌లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ అధ్యయనం జరుపుతోంది. ఈ నేపథ్యంలో సీరం ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ సైరస్ పూనావాలా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# కరోనా మృత్యుఘంటికలు

మొదటిపేజి తరువాయి

డెల్టా వేరియంట్‌కు అడ్డుకట్టవేయడంలో భాగంగా కఠిన ఆంక్షలు అమలు చేసేందుకు అదనపు మిలటరీ సిబ్బందిని కూడా రంగంలోకి దించుతున్నట్టు న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. డెల్టా వేరియంట్ శరవేగంగా వ్యాప్తిచెందుతోందని.. దీన్ని కట్టడి చేసేందుకు గురువారం సాయంత్రం నుంచి వారం పాటు అమలు చేయనున్నట్టు తెలిపింది.

# తెలంగాణలో 427 పాజిటివ్ కేసులు

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటల వరకు 427 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్-19తో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. 609 మంది బాధితులు వ్యాధి నుంచి పూర్తిగా కోలుకున్నారు. తాజా కేసులతో కలుపుకుని పాజిటివ్ కేసుల సంఖ్య 6,51,716కి చేరింది. వీటిలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,812గా ఉంది. అధికారులు బుధవారం 87,509 శాంపిల్స్‌ను పరీక్షించారు. **జిల్లాల వారీగా నమోదైన కొవిడ్ పాజిటివ్ కేసుల వివరాలిలా ఉన్నాయి. ఆదిలాబాద్-4, భద్రాద్రి కొత్తగూడెం-6, జీహెచ్‌ఎంసీ-68, జగిత్యాల-16, జనగామ-5, జయశంకర్ భూపాలపల్లి-6, జోగులాంబ గద్వాల-2, కామారెడ్డి-2, కరీంనగర్-43, ఖమ్మం-23, కొమురంభీం ఆసిఫాబాద్-4, మహబూబ్‌నగర్-5, మహబూబాబాద్-6, మంచిర్యాల-15, మెదక్-3, మేడ్చల్ మల్కాజ్‌గిరి-28, ములుగు-4, నాగర్‌కర్నూల్-4, నల్లగొండ-26, నారాయణపేట-2, నిర్మల్-0, నిజామాబాద్-6, పెద్దపల్లి-22, రాజన్న సిరిసిల్ల-15, రంగారెడ్డి-21, సంగారెడ్డి-3, సిద్దిపేట-13, సూర్యాపేట-14, వికారాబాద్-1, వనపర్తి-4, వరంగల్ రూరల్-8, వరంగల్ అర్బన్-41, యాదాద్రి భువనగిరి-7.**

# దండోరా సభాస్థలి మార్పు

మొదటిపేజి తరువాయి

వాయిదా పడే అవకాశం కనిపిస్తుంది. శనివారం జరగబో యే కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సమావేశంలో సభ నిర్వహణపై నిర్ణయం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో మాట్లాడిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. పార్లమెంటరీ కమిటీ పర్యటన ఉన్నందున ఈనెల 18న నిర్వహిం చనున్న సభకు హాజరుకాలేనని తెలియజేశారు. సాధ్యమైనంత వరకు సభను వాయిదా వేసుకోవా లని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. 21వ తేదీ తర్వాత సభ ఎప్పుడు పెట్టినా హాజరయ్యేందుకు అభ్యం తరం లేదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మ కంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభలను విజయవంతం చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీకి చెందిన నాయకులను స్థానిక నేతలతో సమన్వయం చేసుకునేందుకు సమన్వయకర్తలను నియమించింది. రెండు రోజుల కిందట రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నియమించారు. వారందరికీ దిశానిర్దేశం చేసేందుకు ఇవాళ సాయంత్రం ఇందిరా భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు కార్యనిర్వాహక అధ్యక్షులు, సీనియర్ నేతలు పాల్గొని నియోజకవర్గ సమన్వయకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు.

### మరో చోటుకి సభ?

భువనగిరి నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్డు వద్ద నిర్వహించాలనుకున్న సభకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్వర కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ మేరకు సభ జరిగే ప్రాంతాన్ని మార్చే యోచనలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు, పరిసర ప్రాంతాల్లోని స్థలాలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# చనిపోయిన వ్యక్తిని బతికిస్తా నంటూ పూజలు

మొదటిపేజి తరువాయి

చెందాడు. మంత్రాల కారణంగానే రమేష్ మృతి చెందాడని.. పుల్లయ్య అనే వ్యక్తిని బాధిత కుటుంబ సభ్యులు చితక బాదారు. తానే మంత్రాలతో రమేష్‌ని చంపానని, మంత్రాలతో మళ్లీ బతికిస్తానంటూ ఉదయం నుంచి శవం దగ్గర పుల్లయ్య పూజలు చేయడం మొదలుపెట్టాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పుల్లయ్యను అదుపులోకి తీసుకున్నారు. రమేశ్ మృతదేహాన్ని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

# ప్రత్యక్ష బోదనపై సీఏంకు నివేదిక

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో విద్యా సంస్థల పునఃప్రారంభం, ప్రత్యక్ష బోధనకు సంబంధించి విద్యాశాఖ సీఎం కేసీఆర్‌కు నివేదిక సమర్పించింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తరగతులు పునఃప్రారంభించేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి నుంచి పీజీ వరకు ప్రత్యక్ష తరగతులను నిర్వహించేందుకు విద్యా శాఖ సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. దీనిపై ఇవాళ సాయంత్రం లేదా రేపు రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంది.

# భద్రకాళి ఆలయ అభివృద్ధికీ చేయూత

మొదటిపేజి తరువాయి

పార్క్ లో సంతోష్ కుమార్ మొక్కలు నాటారు. కాజీపేట దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన రాజ్యసభ సభ్యులు దర్గా ఆవరణలో మొక్కలు నాటారు. బిషప్ చర్చి ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజలకు సౌకర్యార్థం పాలన చేరువయ్యేందుకు ముఖ్యమంత్రి జిల్లాలను విభజించడం జరిగిందన్నారు. విద్యుత్ కాలనీలో రిటైర్డ్ ఉద్యోగులు మొక్కలను దత్తత తీసుకొని పెంచడం సంతోషం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, తాటికొండ రాజయ్య, మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ నాగుర్ల వెంకన్న, రాష్ట్ర వికలాంగుల సంస్థ ఛైర్మెన్ వాసుదేవరెడ్డి, కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, రాష్ట్ర నాయకులు కేశవ్ రావు, సతీష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, డివిజన్ ఇంచార్జి అనిల్, కాజీపేట్ దర్గా పీఠాధిపతి ఖుస్రో పాషా, బిషప్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానం మరొకరికి ప్రాణ దానం

▸▸ఒమేగా బన్ను హాస్పిటల్లో అవయవదానంపై అవగాహన సదస్సు ▸▸ముఖ్య అతిధిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




**వరంగల్ ,నేటిధాత్రి:** అవయవ దానం ద్వారా మరోకరికి ప్రాణం పోయచ్చని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. తల్లి జన్మ నిస్తే అవయవ దానం ద్వారా మరో ప్రాణికి పునర్జన్మ నిచ్చేగొప్ప అవకాశం అని అయన పేర్కొన్నారు. హన్మకొండ ములుగురోడ్డు లోని ఒమేగా బన్ను హాస్పిటల్లో అవయవదానంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాణదానం కు మించిన సేవ మరేది లేదని ప్రతి ఒక్కరు అవకాశంగా తీసుకొని సామజిక బాధ్యతగా అవయవ దానానికి ముందుకు రావాలని అయన పిలుపునిచ్చారు. 150 ఒమేగా సిబ్బంది మరియు యాజమాన్యం అవయవ దానానికి ముందుకు రావటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆసుపత్రి యాజమాన్యం చక్కటి ఆలోచన తో ముందుకు వచ్చి ప్రపంచ అవయవ దినం వేదిక చేసుకొని డోనర్ ల ను ప్రోత్సహించటం చాలా గొప్పదని తద్వారా వారి సేవ భావాన్ని చాటుకున్నారని అన్నారు. ఇందులో భాగంగా తాను స్వయంగా అవయవ దానం చేస్తా అని అంతే కాకుండా ప్రజలను ప్రోత్సహిస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో తన నియోజకవర్గంలోను త్వరలో అవయవ దానం, రక్తదానం కార్యక్రమాలు నిర్వహిస్తానని అయన పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఒమేగా బన్ను హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ చరణ్ జిత్ రెడ్డి, వైద్యులను అలాగే జీవన్ దార్ సంస్థ బాధ్యులను అయన ప్రత్యేకంగా అభినందించారు. ఒమేగా బన్ను హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చరణ్ జిత్ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానం గొప్పదని మరణించిన తరవాత కూడా మరో వ్యక్తిలో సంజీవంగా ఉండగలమని ప్రతి ఒక్కరు ముందుకి వచ్చి అవయాలు డొనేట్ చెయ్యాలి అని అయన కోరారు ఇలాంటి సదుపాయం మన ఒమేగా బన్ను హాస్పిటల్ లో చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. జీవన్ దార్ సంస్థ సీనియర్ కో ఆర్డినేటర్ భానుచంద్ర అవయవదానం పట్ల అవగాహన కలిపించారు. సుమారు 150 మంది అవధానం చేస్తామని అంగీకార పత్రాలను జీవన్ దార్ సంస్థకు ఎం.ఎల్.ఏ దాస్యం వినయ్ భాస్కర్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఒమేగా వైద్యులు డాక్టర్. ఏ. రవీందర్ రెడ్డి, డాక్టర్. పి. వెంకట సింహ, డాక్టర్.ఏ.నిఖిల్,డాక్టర్.దిలీప్ మేనేని, డాక్టర్.నాగరాజు, బన్ను ఆరోగ్య సేవ సంస్థ డైరెక్టర్ ఈ వి శ్రీనివాస్ రావు, జీవన్ దార్ కో ఆర్డినేటర్ పవన్ రెడ్డి మరియు ఒమేగా సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉండీ

## తెలంగాణ రజకులకు ఏన్యాయం

**దెస్క్,నేటిధాత్రి:** రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామాత్యులు గా బిసి సామజిక నేత ఉండి ప్రభుత్వం రజకులకు ఏమి న్యాయం చేశారు అని బిసి సాంఘిక సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ ని తెలంగాణ రజక రెసెర్వెషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య ప్రశ్నించారు రాజకులని కేవలం ఓటు బ్యాంకు గానే తెలంగాణ రజక ప్రజానీకాన్ని ఉపయోగించుకుంటున్నారు తప్ప తెలంగాణలోని రజకుల న్యాయమైన ఆమోద్యయోగ్యమైన డిమాండ్ ల పరిష్కారానికై సంబంధిత అధికారులతో తగిన విధంగా ఉత్తర్వులు జారీ ఎందుకు చేయుట లేదు అని మండిపడ్డాడు తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రిగారితో రజకుల మీటింగ్ సమస్యలు. రజకులకు నాయం చేసే దిశగా ముఖ్యమంత్రి కి బీసీ మినిస్టర్ మ రజకుల సమస్యలపై విజ్ఞాపన ఎందుకు చేయడం లేదో చేసిన వాగ్దానాలు ఎందుకు అమలుకు నోచుకుంటే లేవో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.రాష్ట్ర రజక ఫెడరేషన్ తెలంగాణ హైద్రాబాద్ ద్వారా రిమార్క్స్ పై రిపోర్ట్ పై



విషయానుసారం తమరికి తెలియచేసిన తెలంగాణలోని రజకుల న్యాయమైన సమస్యల పరిష్కారానికై పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో తెలంగాణ రజక సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం తేది: 11-08-2018న ప్రగతి భవన్‌లో జరిగిన ట్యాంక్బండ్పై ఐలమ్మ విగ్రహం హైదరాబాదులో మూడెకరాల ఐలమ్మభవనం . భవన నిర్మాణం కు అయ్యే ఖర్చు అమలు చేస్తానని ఆమె ఇచ్చి ఏడు సంవత్సరాలు అవుతున్నా ఎందుకు కెసిఆర్ రజకులకు ఇచ్చిన మాట అమలుకు నోచుకోలేదు అని ప్రశ్నించారు 1. హైద్రాబాద్ రాష్ట్ర కేంద్రంలో 3 ఎకరముల స్థలము కేటాయింపు 2. హైద్రాబాద్ లో రజక భవన నిర్మాణారికి రూ. 5కోట్లు మంజూరి చేస్తు ఉత్తర్వులు 3. వరంగల్ లో రజక భవన నిర్మాణాకికి రూ. ఒక కోటి 90 లక్షలు మంజూరి చేస్తూ ఉత్తర్వులు 4. నల్లగొండ జిల్లా కేంద్రంలో రజక భవన నిర్మాణానికి రూ. 50లక్షలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు ఇంకా ఈ యొక్క క్రింది పనులు అమలుకై ఉత్తర్వులు జారీ చేయుట గురించి 1. తెలంగాణ రాష్ట్రంలోని 4329 రజక సహకార సంఘాలకు మరియు వ్యక్తిగతంగా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 45000 మంది రజకులకు రూ. 450 కోట్లు గత రెండు బడ్జెట్లో ఇవ్వవలసిన ..వెంటనే విడుదల చేయాలి. 2. ప్రభుత్వ హాస్పిటల్స్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, రెసిడెన్సీ స్కూల్స్, దేవాలయాల్లో బట్టలుతికే పనిని కాంట్రాక్టర్లకి గాకుండా రజకులకే వర్తింపచేయుటకై ఉత్తర్వులు సంబంధిత అధికారులకు జారీ ఎందుకు చేయడం లేదు . రజక వృత్తిపైన ఆదారపడిన ప్రతి రజకులకి ఆసరా పథకం వర్తింపజేసెల ఉత్తర్వులు జారీ చేయడం తెలంగాణలోని రజకుల సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగేటువంటి రజక సంక్షేమ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి.తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైద్రాబాద్ లోను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయుటకై వెంటనే తగిన విధంగా ఉత్తర్వులు జారీ చేయాలి. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను 2021 సెప్టెంబర్ 26న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేయాలి.తెలంగాణలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రభుత్వ హాస్పిటల్స్, దేవాలయాలలో తదితర ప్రభుత్వ సంస్థల్లో దోబీ పోస్టులను రజకులనే భర్తీ చేసే విధంగా జీవో నెం. 27 సవరించాలి అన్న డిమాండ్ లు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**దుగ్గొండి,నేటిధాత్రి :** మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాజన్న-రాజమని దంపతుల రెండవ కుమారుడు నవీన్-కీర్తన ల వివాహానికి ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రాళ్ల బాబు,నాచినపల్లి గ్రామ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, చపాలబండ ఎంపీటీసీ పిండి కుమార్ స్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు కాంచరకుంట్ల నర్సింహారెడ్డి,వార్డ్ సభ్యులు చెన్నూరు అచ్చిరెడ్డి,కొత్తపల్లి నర్సయ్య, నాయకులు చెన్నూరు కిరణ్ రెడ్డి,మాదాసు సాంబయ్య, బొమ్మినేనీ భరత్, తప్పేట లక్ష్మీనారాయణ, చెన్నూరు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోష్

**వరంగల్ జిల్లా ,నేటిధాత్రి:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి భాధితులకు న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు చెపట్టిన అనంతరం పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి తొలిసారిగా వెలేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా అధికారులతో కల్సి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పనితీరుతో పాటు స్టేషన్ రిసెప్షన్ విభాగం మరియు ఐటీ విభాగం పనీతీరును పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో అత్యఅధికంగా నమోదయ్యే కేసులతో పాటు నేరాల నియంత్రణ గురించి తీసుకుంటున్న చర్యలపై సి.పి స్టేషన్ ఎస్.ఐను అడిగితెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ సిబ్బంది ముచ్చటిస్తూ సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సిబ్బందిని వ్యక్తిగతంగా అడిగితెలుసుకొవడంతో పాటు శాఖపరమైన సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా విధులు నిర్వహించాల్సి వుంటుంది. మనం నిర్వహించే విధులతోనే ప్రజలకు పోలీసులపై గౌరవం పెరుగుతుందని. పెండింగ్ లో వున్న కేసుల పరిష్కరించడంలో సిబ్బంది సమన్వయం



పనిచెయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ అవరణలో సిపి చ్ఛేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రముంలో సెంట్రల్ జోన్ డిసిపి పుష్పా ,కాజీపేట ఏసిపి శ్రీనివాస్, వేలేరు ఎస్.ఐ వేంకటేశ్వర్లు ,ప్రోబేషనరి ఎస్.ఐ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్కురికి సోమన పదాకృత సంకలనము గ్రంధావిష్కరణ

## హాజరు కానున్న మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి:(జనగామ)నేటిధాత్రి:** తొలి తెలుగు విప్లవ కవి సోమనాథుడి పై పలువురు కవులు రాసినటువంటి కవితలను కవితాసంపుటిగా, సంకలనంగా తయారు చేసిన కవితా సంకలన గ్రంథాన్ని నేడు 14వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణంలో గ్రంథావిష్కరణ ఉత్సవ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖామంత్రి మాన్యశ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ ఇతర ముఖ్యులు పాల్గొంటారని కవి, రచయిత సోమనాథ కళాపీఠం అధ్యక్షులురాపోలు సత్యనారాయణ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి, శ్రీ సాయి సరస్వతి విద్యా వికాస్ సిద్దిపేట,సోమనాథ కళాపీఠం పాలకుర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు, సాహితీ,ప్రియులు,కవులు, కళాకారులు, యువతీ,యువకులు అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని రాపోలు కోరారు.

# నూతన ఎస్సైలకు సన్మానం

**నర్సంపేట, నేటిధాత్రి:** పోలీస్ స్టేషన్ లో నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎస్సై లు భానోత్ రామ్ చరణ్, బొజ్జా రవీందర్ లను నవ తెలంగాణ ఆటో యూనియన్ , నర్సంపేట డిసిఎం అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, వాసు భాస్కర్ ,పూజారి బాబు, నర్సంపేట డివిజన్ డిసిఎం అసోసియేషన్



ఉపాధ్యక్షులు మండల రాములు, అనుముల రాజ్ కుమార్, కించ రమేష్, రామకృష్ణ ,అన్ని యూనియన్ల బాధ్యులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
శనివారం 14-08-2021

# దళితులకు 3 ఎకరాల భూమి ఎక్కడ...?

నల్లబెల్లి-నేటి ధాత్రి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని మందకృష్ణ మాదిగ, అద్దంకి దయాకర్ మాల పిలుపు మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో రొండవ రోజు రిలే నిరాహార దీక్ష ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధన లో పాల్గొన్న ఎంతోమంది దళిత ఉద్యమకారులను విస్మరించిన సీఎం కేసీఆర్ ఒక్క హుజురాబాద్ ఎన్నికల కోసం హడావుడిగా దళితులపై అపారమైన ప్రేమను చూపించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు గతంలో దళితులకు 3 ఎకరాల భూమి, దళితులను తెలంగాణ ముఖ్యమంత్రి గా చేస్తానని హామీ ఇచ్చిన మాట నిలుపుకోవడం లో ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలం అయిన సంగతి అందరికి తెలిసిందే ఎన్నికలు వస్తాయి అంటే వరాలు కురిపించడం లో ఆయనకు ఆయనే సాటి ఇప్పటికైనా కెసిఆర్ ఎన్నికల ముందే ఎలాంటి చర్యలు లేకుండా రాష్ట్రంలో అన్ని



నియోజకవర్గాల్లో దళిత బందు అమలు చేయాలని ప్రతి కుటుంబానికి 10 లక్షలు వారి ఖాతాలో జమ చేయాలని లేని పక్షాన ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బోట్ల నరేష్, మల్లయ్య,రంజిత్,కోమల,రమేష్,రాజు,శ్రీకాంత్, సమ్మయ్య, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు అక్రమాలపై విచారణ చేపట్టాలి

## తహసిల్దార్ హరికృష్ణకు బిజెపి నాయకుల వినతి పత్రం

**శాయంపేట,నేటిధాత్రి:** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు నష్టం వాటిల్లే విధంగా క్వింటకు 10కిలోల చోప్పున అధిక తూకం వేస్తూ చెల్లింపుల్లో కోతలు విధిస్తూ అవినీతికి పాల్పడ్డ నిర్వాహకులపై వెంటనే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చోటు చేసుకున్న అవినీతిపై విచారణ, ఏకకాలంలో రైతుల రుణమాఫీ, ఫసల్ బీమా యోజన పథకం అమలు, సబ్సిడీ యంత్రాల పంపిణీ చేపట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శాయంపేట తహసీల్దార్ హరికృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే నాయకులు కొనుగోలు ప్రక్రియలో రైతులకు జరిగిన అన్యాయంపై వెంటనే విచారణ చేపట్టి రైతులకు కూతలు విధించిన డబ్బులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. 2018 మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణ మాఫీ లక్ష రూపాయలు ఎక కాలంలో చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, సబ్సిడీపై



వ్యవసాయ పరికరాలు వెంటనే రైతులకు అందచేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనం దేవరాజు, బాసాని విద్యాసాగర్, మండల ప్రధాన కార్యదర్శి నరహరశెట్టి రామకృష్ణ, మండల కార్యదర్శి బత్తుల రవి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బాసని నవీన్, కోమటి రాజశేఖర్ మేకల సుమన్, కడారి చంద్రమౌళి, చెల్పూరి రాజు నాయకులు పాల్గొన్నారు.

# భరోసా ఇచ్చిన సర్పంచ్



కొత్తగూడ, నేటిధాత్రి: కొత్తగూడ మండలం వెలుబెల్లి గ్రామానికి చెందిన రాసాల రమేష్ వర్షం పడుతున్న సమయంలో వరిగడ్డి తడవకుండా తాడిపత్రి కప్పి ఇంటికి తిరిగివచ్చిన తర్వాత ముక్కునుండి నోటి ద్వారా రక్తం కారడం తో మెరుగైన వైద్యం కోసం నర్సంపేట కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ వజ్జవెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ సురేష్, వార్డు మెంబర్ వెంకన్న వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఉచిత టీకా అభియాన్

హసన్ పర్తి నేటిధాత్రి హసన్ పర్రి 66వడివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత టికా అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వడివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ హాజరై మాట్లాడుతూ కరోణ విపత్కర కాలంలో కోవిడ్ వైరస్ బారినపడి ప్రపంచవ్యాప్తంగా చాలా వరకు ప్రజలు మృత్యువాత పడ్డారని ఈ వైరస్ ని ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలు యుద్ధం కొనసాగించారని ఈ తరుణంలో భారత ప్రధాని మోదీజీ దేశ ప్రజలందరికీ ఉచితంగా కొన్ని కోట్ల టీకా డోసులు అందించి పేద ధనిక తేడా లేకుండా దేశమంతటా వ్యాక్సిన్ని ప్రవేశపెట్టారు. భారత దేశ ప్రజలు మోదీకి రుణపడి ఉంటారని తెలియజేశారు. టీకావేసుకోవడం ప్రతి ఒక్కరూ విధిగా భావించాలని స్థానికులకి స్వయంగా వెన్నంటి ఉండి టీకా డోసులు ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వాణిశ్రీ ,భాజపా రాష్ట్ర నాయకుడు మారపెల్లి రాం చంద్రా రెడ్డి, 66వడివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ప్రధానకార్యదర్శి మట్టేడ సుమన్,ఉపాధ్యక్షుడు బండారి శేఖర్, వెల్పుల రమేష్,ఆలేటి సత్యప్రకాశ్,గంట సత్యం,తాళ్ల రమేష్,కందకట్ల కుమారస్వామి,కందుకూరి సాయిచంద్,గొర్ర కుమార్,వెల్గేటి తిరుపతి రెడ్డి,దాది మధుసూదన్,సతీష్,బోడ సారంగపాణి,పర్లపల్లి రాజ్ కుమార్, ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అనాధాశ్రమంలో వర్ధంతి వేడుక

**మిర్యాలగూడ, నేటిధాత్రి:** పట్టణంలోని ఫెయిత్ బంజారా అనాధ ఆశ్రమంలో శ్రీ ప్రభాకర్, హీరాబాయి దంపతుల కుమారుడు మహేష్ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానము, స్వీట్లు ,పండ్లు, సరుకులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులుహన్య నాయక్, రమాబాయి, సూర్య నాయక్, చందు లాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# వాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్

**మల్కాజిగిరి (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా),నేటిధాత్రి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గం 140 డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మొదటి మరియు రెండవ డోస్ వాక్సినేషన్ సెంటర్ ని స్థానిక కార్పొరేటర్ శ్రావణ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భం గా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ శుక్రవారం మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో 300 కోవిషీల్డ్ వ్యాక్సిన్ ప్రజలకు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మురళి గౌడ్, సునీల్ యాదవ్, సతీష్ యాదవ్, శ్రీకాంత్, పాల్, పాల్గొన్నారు.




# అద్వానంగా మారిన మడికొండ రోడ్డు

కాజీపేట, నేటిధాత్రి:మడికొండలోని ఖండాల డాబా నుంచి మొదలుకొని బస్వరాజు సారయ్య పెట్రోల్ బంక్ వరకు ఉన్న నేషనల్ హైవే రోడ్డు అడుగడుగునా గుంతలు, అతుకులతో అద్వానంగా మారింది. ఈ రోడ్డుపై వాహనచోదకులు ప్రయాణం చేయడానికి నిత్యం తిప్పలు పడుతున్నారు. నగరాన్ని సుందరమయంగా తీర్చిదిద్దుతామంటు హామీలు ఇస్తున్న పాలకుల మాటలు అమలులోకి రావడం లేదు. రోడ్డుపై కొద్దీ కొద్దీ దూరంలోనే గుంతలు, అతుకుల రోడ్డు ఉండడంతో వేగంగా వచ్చిన వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డుపై వందలాది వాహనాలు ప్రయాణాన్ని కొనసాగిస్తుంటాయి. నిత్యం ఈ రోడ్డు మీదుగా వెళ్లే ద్విచక్రవాహణదారులు తాము నడుంనొప్పిల బారిన పడుతున్నామని, వాహనాలు సైతం త్వరగా రిపేరుకు వస్తున్నాయని బాధను వెలుబుచ్చుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ కారు గుంతలుగా ఉన్న రోడ్డును గమనించకుండా



వేగంగా వచ్చి సడెన్ బ్రేకు ను వేయడంతో వెనకాలే వస్తున్న బైకు కారును ఢీకొనడంతో బైకుపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తరుచు ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.మడికొండ ప్రధాన రహదారి రోడ్డు మరీ అద్వాన్నంగా తయారయ్యింది. నిత్యం ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఎన్ హెచ్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఆరురి రమేష్ లు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులను చేపట్టాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ కార్యాలయం, ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నాలు చేస్తాం.

# జాతీయ యువజన అవార్డ్




కయూ క్యాంపస్, నేటిదాత్రి భారత ప్రభుత్వం కేంద్ర క్రీడల, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు సామాజిక సేవరంగంలో విశిష్ట సేవలందించినహా వారికి న్యూఢిల్లీ లో ని విజ్ఞాన్ భవన్ లో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జరిగిన జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అవార్డును కేంద్ర క్రీడల మరియు యువజన శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ప్రధానం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి మహ్మద్ ఆజమ్ ఒక్కరే ఎంపికై అవార్డు అందుకోవడం విశేషం.హా హా2017-18 సంవత్సరాలకు గానుహా తెలంగాణను రాష్ట్రం కరీంనగర్ జిల్లా, మంకమ్మతోట కు చెందిన మహ్మద్ ఆజమ్హా గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలైన రక్తదానం, అవయదానం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం,హరితహారం, జల సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, స్వచ్ఛ భారత్, ప్లాస్టిక్ నిషేధం వంటి పర్యావరణ చైతన్యాన్ని పెంపోందించే కార్యక్రమాలతో పాటు వివిధ గురుకుల పాఠశాలల్లో,కళాశాలల్లో విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల పెంపుదల,వ్యక్తిత్వ వికాసం, ఆంగ్ల భాష నైపుణ్యాల మెరుగుదల, కెరియర్ గైడెన్స్,బడిబాట వంటిహా వాటిపై సదస్సులు,ర్యాలీలు నిర్వహించి, కరపత్రాల పంపిణీవంటివేకాక,హా వివిధ గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల పట్ల అవగాహన , చైతన్య కార్యక్రమాలు చేపట్టి యువతను చైతన్యం చేసి సమాజాభివృద్ధికి పాటు పడినందుకు జాతీయ ఉత్తమ యువజన అవార్డ్ అందుకున్నారు. మహ్మద్ ఆజమ్ ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్లవిభాగంలో పరిశోధన చేస్తున్నారు.హా

# దళిత బందును వ్యతిరేకిస్తే ఖబర్దార్

కొత్తగూడ, నేటి ధాత్రి.కొత్తగూడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొత్తగూడ ఎస్సీ సెల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పశువుల గట్టయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు దేశంలోని దళితులకొరకు అత్యంత మంచి పథకాన్ని తీసుకు వస్తే, అది మింగుడు పడని ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలు వ్యతిరేకించడం సిగ్గుచేటన్నారు. 50 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ మరియు బిజెపి పార్టీ దళితుల కొరకు ఏ పథకాన్ని ప్రవేశపెట్ట లేదన్నారు. ఏజెన్సీ దళితుల ఓట్లు కావాలి కానీ ఎమ్మెల్యే కానీ మరి ఎవరు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దళిత బందును వ్యతిరేకించే ఏ పార్టీలను అయినా రానున్న ఎన్నికల్లో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్, బిజెపిపార్టీలు అడ్డుకోవడం మానాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారం మండలం గంగారం మండలం ప్రచార కార్యదర్శి చెన్నూరి వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షుడు సల్లూరి సారంగపాణి, వార్డు మెంబర్ సునారిమోహన్ రావు, చింత అనిల్, జనగం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నడి కూడ నేటి ధాత్రి:పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో2021 సంవత్సరానికి గాను శుక్రవారం పిఆర్టియు సభ్యత్వనమోదు కార్యక్రమాన్నిపి ఎన్ రామ కృష్ణా పూర్,పిఎస్కంతాత్మ కూర్,.జెడ్పీ ఎన్ ఎన్ కంరాత్మకూర్, జెడ్పీఎస్ఎస్ కౌకొండ,పిఎస్ధర్మారం, జెడ్పీఎ స్ ఎ స్ నడికూడ పాఠశాలలో చేపట్టడంజరిగింది. ఈసభ్యత్వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పిఆర్ టియు సంఘం ఎల్లప్పుడు పోరాడుతూనే ఉంటుందని, ఉపాధ్యాయులకు మరియు ఉద్యోగులకు మూడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా పిఆర్సి 30శాతం ఫిట్మెంట్ తో ఉపాధ్యాయులకు కాకుండా అందరూ ఉద్యోగులకు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించే ఈ విధంగా పిఆర్టియు కృషి చేసిందన్నారు. మోడల్ స్కూల్ ,కేజీబీవీ ఉద్యోగులు అందరికీ వారం రోజుల్లో 30 శాతం ఫిట్మెంట్ జీవో ఉత్తర్వులను ఇప్పించేందుకు కృషి చేసిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసు 58 సంవత్సరాలనుండి 61 సంవత్సరాలకు పెంచడంలో ,మహిళా ఉపాధ్యాయిణులకు ప్రత్యేక సెలవులు మొదలైన వాటిని సాధించామని, త్వరలో సిపిఎఫ్ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ (జిపిఎఫ్) లోనికి తీసుకొస్తామన్నారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కూడా పాత పెన్షన్ జీవో తీసుకొస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోరే బిక్షపతి, నందికొండ రఘోత్తం రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మోడెం రాజేందర్ బాబు, మండల శాఖ అధ్యక్షులు దూదిపాల సాంబ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అచ్చ సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ మహ్మద్,రహీం,ఇంద్రసేనా రెడ్డి, నర్సింహా రెడ్డి,వీరాస్వామి, కుమార స్వామి,రజిత, వసుందర,వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకలు



కూకట్పల్లి ఆగస్టు 13నేటి ధాత్రి న్యూస్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర సమితి యువ కిషోరం ఏడుపాయల సాయి వర్ధన్ గౌడ్ జన్మదిన సందర్భంగ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ అద్యక్షులు జిల్లా గణేష్ శాలువాతో సత్కరించిన అనంతరం కేక్ కట్ చేశి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడు ఏడుపాయల సాయి వర్ధన్ గౌడ్ జీవితంలో మరెన్నో పుట్టిన రోజులు జరుపు కుంటూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఖాశినాథ్ యాదవ్, ఏడుపాయల శ్రీను, గుట్ట సాయి, పండు, రఫిక్, లల్లన్, కిట్టు, ఫజల్,అఖాష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానము 2020 ని తిరస్కరించండి

నేటిదాత్రి , వరంగల్ అర్బన్ అఖిల భారత విద్యా హక్కుల వేదిక ఏఐఎఫ్ ఆర్ టి ఇ పిలుపు మేరకు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ వరంగల్ అర్బన్ మరియు రూరల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో లో ఎన్ ఈ పి 20 20 ని తిరస్కరిస్తూ కాళోజీ సెంటర్ హనుమకొండ నందు నిరసన ప్రదర్శన చేపట్టారు. విద్య భారతదేశంలోని ప్రతి బిడ్డ మరియు యువత యొక్క ప్రాథమిక హక్కు, అందువల్ల కులం , మతం, లింగ ,సంపద, ప్రాంతీయ భాషా భేదం లేకుండా నాణ్యమైన, శాస్త్రీయ మరియు హేతుబద్ధ మైన విద్యనందించాలి కానీ ఎన్ ఈ పి 2020 పబ్లిక్, ప్రైవేట్ , ప్రాపర్టీస్ పథకాలతో నిర్వహించే ప్రయత్నంచేస్తూ అందరి పిల్లలకు విద్య ఉచితంగా అందే అవకాశం లేకుండా పోతుంది. క్రమంగా విద్యా ప్రైవేటు, ప్రైవేటైజేషన్ అయిపోయి పేద పిల్లలు విద్యకు దూరమయ్యేలా చేస్తున్నది. ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి బదులు విలీనం పేరుతో పాఠశాలలను మూసివేసే ప్రయత్నం చేస్తున్నది. ఎన్ ఈ పి ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ,కాషాయీకరణ మరియు కేంద్రీకరణ నయా ఉదారవాద వ్యూహంతో అందరికీ నాణ్యమైన విద్య అందిస్తుందని తెలియజేస్తున్నది. కానీ ఇది మన రాజ్యాంగ హక్కులకు ద్రోహమని మరియు మోసపూరితమైనదని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ భావిస్తున్నది. విద్యా వ్యాపారీకరణ ప్రైవేటీకరణ కొంతమందికి మాత్రమే ప్రయోజనాలు పెంపొందిస్తుంది .కనుక ప్రజా వ్యతిరేకమైన విధానంగా భావిస్తూ ఎన్ ఈ పి ని ప్రజలంతా వ్యతిరేకించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్య హక్కుల వేదిక రాష్ట్ర కోశాధికారి డాక్టర్ యం. గంగాధర్ ,విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు ఎన్. తిరుపతి ఎండి .అబ్దుల్ హలీం, వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు టి. సుదర్శనం,జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవీందర్ , ప్రధాన కార్యదర్శి ఎం.రఘుపతి ,వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు కందుకూరి దేవదాసు, ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, డి. మహేందర్ రెడ్డి , కే .శ్రీనివాస్, కె. భోగేశ్వర్, రఘువీర్,సిహెచ్.అశోక్ ,డి.నాగయ్య తిరుపతి రెడ్డి ,భాస్కర్, రఫీ ,వెంకన్న, బాల శివ రెడ్డి, ఆదిరెడ్డి ,యం .డి ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంట

కాజీపేట, నేటిధాత్రి:కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. కాజీపేట మండలంలోని కుమ్మరిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మతాంగి రవికుమార్ తండ్రి మతాంగి ఉప్పలయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ విషయాన్ని తెలుసుకొన్న ఆయన శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని దైర్యంగా ఉండాలని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గంగారపు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నద్దునూరి రవీందర్, ఇల్లందుల సంతోష్, మాతంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

14-08-2021 శనివారం

# ఘనంగా కాసం పుల్లయ్య వెడ్డింగ్ షాపింగ్ మాల్ ప్రారంభం

## సందడి చేసిన సినీనటి కాజల్ అగర్వాల్



**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** వరంగల్ చౌరస్తా లో నూతన హంగులతో, సరికొత్త డిజైన్లతో ,నాణ్యమైన వస్త్రాలను ఓరుగల్లు ప్రజల కొరకు ఏర్పాటు చేసిన నూతన వెడ్డింగ్ షాపింగ్ మాల్ ను రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ,వెండితెర సౌందర్య కాజల్ అగర్వాల్ శుక్రవారం ప్రారంభించినట్లు షాపింగ్ మాల్ అధినేత ఓం నమశ్శివాయ తెలిపారు. ముఖ్య అతిథులుగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు, పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, మాజీ మేయర్ బండ ప్రకాష్ , ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, చల్ల ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్, తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ ,వాసుదేవ రెడ్డి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వాన, కార్పొరేటర్లు, దితరులు పాల్గొన్నారు. డిజె సౌండ్ లతో ,కళాకారుల ఆటపాటలతో వరంగల్ చౌరస్తా మార్మోగింది.

# దర్గాలో ఎంపీ జోగినపల్లి ప్రత్యేక ప్రార్థనలు



**కాజీపేట, నేటిధాత్రి:** దర్గా కాజీపేట లోని బియాబాని దర్గాలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. హన్మకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన దర్గా కాజీపేటలోని బియాబాని దర్గాను సందర్శించారు. వీరికి దర్గా పీఠాధిపతి కుసురుపాషా ఘనంగా స్వాగతంను పలికి, దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపించారు. ఎంపీ సంతోష్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్ లను పీఠాధిపతులు ఆకుపచ్చ శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం బియాబాని దర్గా ప్రాంగణంలో ఎంపీ జోగినపల్లి సంతోష్ హరితహారం భాగంలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, కార్పొరేటర్ షార్తాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబకర్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**సుబేదారి (వరంగల్ అర్బన్ )నేటిదాత్రి:** హన్మకొండ, జూలై వాడలోని ,తెలంగాణ జంక్షన్ వద్ద పేద కూలీలకు ఆహార పొట్లాలను పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు కానుగంటి సుభాష్ తెలియజేశారు. క్లబ్ సీనియర్ లయన్ సంజీవరెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని లయన్ కె నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా లయన్ మోహన్ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపడమే క్లబ్బు లక్ష్యమని అన్నారు .దాదాపు 200 మంది పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగిందని లయన్ సుభాష్ తెలిపారు.

# కార్మిక రంగంలో సేవలకు గుర్తింపు



**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 18 వా వార్షికోత్సవం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ రంగంలో సేవల ందిస్తున్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బస్కె దశరథం, జిల్లా అధ్యక్షులు వేములకొండ సంపత్, కోశాధికారి వల్లపు అంకమరావు లకు కార్మిక రత్న అవార్డులను బి ఎన్ ఆర్ కె ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలయ్య అందించారు. ఈ కార్యక్రమం లో బి ఎన్ ఆర్ కె ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రేణుమాల శ్యామ్ ,జిల్లా నాయకులు దువ్వటి సాంబయ్య,జేరిపోతుల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీపై చర్యలు తీసుకోవాలి



రేగొండ నేటి ధాత్రి రేగొండ: జయశంకర్ జిల్లా రేగొండ మండలం రామన్నగూడెం తండా గ్రామం లో ఈ రోజు ఉదయం 20 మంది రేగొండ పోలీస్ సిబ్బంది వచ్చి తండా లో ఉన్న బెల్లం, పటకి తో తయారు చేసే గుడుంబా అదేవిధంగా బాటిళ్లను పట్టుకోవడం జరిగింది. ఇప్పటినుంచి తండాలో ఎవరైనా గుడుంబా పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రేగొండ ఎస్సై కృష్ణ ప్రసాద్ చెప్పడం జరిగింది. అలాగే గ్రామంలో ప్రతి వ్యక్తి మాస్కులు ధరించి ఉండాలని, ఎవరైతే బయటికి వెళ్తున్నారో వారు తప్పకుండా మాస్కులు ధరించి వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిక్యా నాయక్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి బానోతు రాజేందర్ నాయక్, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు రాజు నాయక్, అనిల్, వినోద్,నవీన్, రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న బీజేపీ నాయకులు

రాయికల్(జగిత్యాలజిల్లా)నేటిధాత్రి:గత కొంత కాలంగా కారోన విజృంభిస్తున్న నేపథ్యంలో కారోన కాటుకు మృతి చెందిన వారికి స్వచ్ఛందంగా అంతక్రియలు నిర్వహిస్తున్న బీజేపీ యువనాయకులు రాయికల్ పట్టణానికి చెందిన బిజెపి కార్యదర్శి సామల సతీష్, మైతపూర్ చెర్ల కొండాపూర్ గ్రామాల ఎంపీటీసీ మండల యువ మోర్చా అధ్యక్షుడు రాజనాల మధు కుమార్,యువ మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు గుడికందుల ప్రదీప్, పట్టణ యువ మోర్చా కోశాధికారి సింగు నవీన్ వీరితో పాటు రాయికల్ పట్టణానికి చెందిన సుంకే వంశీ, మైతపూర్ గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుంపల రాజారెడ్డి ,కుంట భూమేష్ లు కలిసి పలు గ్రామాల్లో కరోనా మృతులకి అంతక్రియలు నిర్వహిస్తు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అంతక్రియలు నిర్వహిస్తూ ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు అలానే శుక్రవారం రోజు మైతపూర్ గ్రామనికి చెందిన గన్నే చంద్రయ్య కరోనా తో మృతిచెందగా వారి మృతదేహానికి హిందూ సంప్రదాయం ప్రకారం కిట్లు ధరించి అంతక్రియలు నిర్వహించారు యువనాయకులు ముందుకు వచ్చి సేవ చేస్తున్న యువనాయకులని రాయికల్ మండల్ బిజెపి అధ్యక్షులు అన్నవెని వేణు, పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, ఐ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగిరెడ్డి రఘుపతి రెడ్డి, పలువురు అభినందించారు నాయకులుగత



కొంత కాలంగా కారోన విజృంభిస్తున్న నేపథ్యంలో కారోన కాటుకు మృతి చెందిన వారికి స్వచ్ఛందంగా అంతక్రియలు నిర్వహిస్తున్న బీజేపీ యువనాయకులు రాయికల్ పట్టణానికి చెందిన బిజెపి కార్యదర్శి సామల సతీష్, మైతపూర్ చెర్ల కొండాపూర్ గ్రామాల ఎంపీటీసీ మండల యువ మోర్చా అధ్యక్షుడు రాజనాల మధు కుమార్,యువ మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు గుడికందుల ప్రదీప్, పట్టణ యువ మోర్చా కోశాధికారి సింగు నవీన్ వీరితో పాటు రాయికల్ పట్టణానికి చెందిన సుంకే వంశీ, మైతపూర్ గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుంపల రాజారెడ్డి ,కుంట భూమేష్ లు కలిసి పలు గ్రామాల్లో కరోనా మృతులకి అంతక్రియలు నిర్వహిస్తు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అంతక్రియలు నిర్వహిస్తూ ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు అలానే శుక్రవారం రోజు మైతపూర్ గ్రామనికి చెందిన గన్నే చంద్రయ్య కరోనా తో మృతిచెందగా వారి మృతదేహానికి హిందూ సంప్రదాయం ప్రకారం పీపీఈ కిట్లు ధరించి అంతక్రియలు నిర్వహించారు యువనాయకులు ముందుకు వచ్చి సేవ చేస్తున్న యువనాయకులని రాయికల్ మండల్ బిజెపి అధ్యక్షులు అన్నవెని వేణు, పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, ఐ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగిరెడ్డి రఘుపతి రెడ్డి, పలువురు అభినందించారు.

# దళిత బంధు పథకాన్ని అమలు చేయాలి



కొడకండ్ల: (జనగామ) నేటిధాత్రి,దళిత బంధు పథకాన్ని కేవలం ఉప ఎన్నిక జరుగనున్న హుజూరాబాద్ లోనే కాకుండా రాష్ట్రమంతటా దళితుల తోపాటు, గిరిజనులకు, మైనార్టీలకు, బహుజనులకు, ఓబీసీలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షలు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో దళిత బంధు సమగ్ర సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడవల్లి సోమశేఖర్ చేపట్టిన దీక్షకు జంగా రాఘవరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి పసునూరి రాజు , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ధర్మారపు బిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాహుల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్గం రవిందర్, మసురం మనోహర్,ఉప్పల వెంకటయ్య, బిక్షమ్ , సోమయ్య, కడారి శివరాములు, తోట రాజు,కప్పల రంగయ్య, నరసింగపురం గ్రామపార్టీ అధ్యక్షుడు వల్లబోజు రమేష్,ఐతే రాజు, ఆలకుంట్ల వెంకటయ్య, చుంచు యాదగిరి, మొండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రామ్ కుమార్,మైదంచెరువు తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్దు నాయక్, గిర్ని తండ అధ్యక్షుడు సుధీర్ నాయక్, జంపాల శ్రీను, రామ్ నాయక్ , నక్క యాకస్వామి,పులి సుధాకర్, యాకుబ్,శ్రీనివాస్ రెడ్డి,జీ భోజ్య నాయక్, మహేష్, వాంకుడొత్ రవిందర్,రవి,విజయ్,భాస్కర్,శ్రీను,ప్రవీణ్, కిరణ్,బాల్సింగ్, నవీన్,రాకెష్,అంజయ్య, రమేష్, యటా అంజయ్య, కునుసొత్ యాకు,శ్రీనివాస్ రెడ్డి,శ్యామరావు, ప్రశాంత్ యాట అజయ్ ,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహిళలు నాగుల పంచమి వేడుకలు



గౌతమ్ నగర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నేటిధాత్రి):శ్రావణ మాసం మొదటి శుక్రవారం నాగుల పంచమి పురస్కరించుకొని మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మహిళలు భక్తి శ్రద్ధలతో నాగ దేవత గుడి వద్ద పుట్టలో పాలు పోసి పసుపు కుంకుమలతో అలంకరించి వరిపేలాలు పాలు గుడ్డు నాగదేవతకు సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కరోనా వల్ల గత రెండు సంవత్సరాల నుండి నాగుల పంచమి జరుపుకోలేని లోటు ఈ ఏటా శ్రావణ మాసం మొదటి శుక్రవారం నాడు పండుగ జరుపుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆ నాగదేవత దయవల్ల కరోనా నశించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కోవిడ్ మృతునికి సంజీవని అంత్యక్రియలు



నేటిదాత్రి కాటారం ఆగస్టు 13కాటారం మండలం దేవరంపల్లిలో కరోనాతో మృతి చెందిన (50) వ్యక్తికి సంజీవని సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించి ఔదార్యం చాటారు. వ్యక్తి గత కొన్ని రోజులుగా కరోనాతో బాధపడుతు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు గురువారం రాత్రి మృతి చెందాడు. మృతదేహన్ని శుక్రవారం స్వగ్రామానికి తీసుకురాగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించాలని సంజీవని సేవా సమితి ట్రస్ట్ సభ్యులను ఆశ్రయించారు. దీంతో ట్రిపుల్ యస్ ట్రస్ట్ సభ్యులు పీపీఈ కిట్లు ధరించి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో ట్రిపుల్ యస్ ట్రస్ట్ సభ్యులు కోడి రవి,బాల్ రాజ్,మధు, హైమద్ లు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి విజయవంతం చేయాలి

నర్సంపేట నేటిధాత్రి : నర్సంపేట పట్టణంలో ఈనెల 18న జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను గౌడన్నలు విజయవంతం చేయాలని నర్సంపేట గౌడ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాంబయ్య గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 న గౌడ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనం వద్ద జెండా ఆవిష్కరణ చేయనున్నట్లు,అలాగే 18 న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను పాకాల రోడ్డు పాపన్న సెంటర్ లో జరుపనున్నట్లు వివరించారు. గౌడ కార్మికుల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్స్ ఇవ్వనున్నట్లు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి,మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చి గౌడలకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గండు వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపేల్లి కుమారస్వామి గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్ గిరగాని రాజు గౌడ్, జూలూరు జలంధర్ గౌడ్ ,సురేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు సుక్క కనకయ్య గౌడ్, వేముల అయిలు సమ్మయ్య గౌడ్, సీనియర్ గౌరవ అధ్యక్షులు సుందరగిరి మల్లయ్య గౌడ్,నాతి సదానందం గౌడ్, జంపయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక నట్టల నివారణ మందుల పంపిణి



కాజీపేట, నేటిధాత్రి:జీవాల ఎదుగుదలపై నట్టలప్రభావం ఎక్కువగా ఉంటుందని కావునా సంవత్సరానికి మూడు సార్లు నట్టల నివారణ మందులను వేయించాలని కార్పోరేటర్ జక్కుల రవిందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం 62వ డివిజన్ పరిధిలోని సోమిడి హనుమాన్ నగర్ లో వెటర్నరీ డా.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు సామూహిక నట్టల నివారణ మందులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల్లో నట్టలు ఉండడంతో జీవాల పెంపకంపై ఆధారపడుతున్న వారు 30 శాతం ఆదాయాన్ని కోల్పోతున్నారని అన్నారు. పశువులకు ఎలాంటి వ్యాధులు వ్యాపించిన వెంటనే పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డైరెక్టర్ మహేష్, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీల సింహగర్జనకు తరలిరండి



రామన్నపేట నేటిదాత్రి యాదాద్రి జిల్లాతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మెన్ అబ్దుల్ సోహెల్ పిలుపుమేరకు ఈనెల 14న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మైనార్టీల సాధన కే నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు తరలిరావాలని రాష్ట్ర మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దిన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈమైనార్టీ గర్జన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాజీ మంత్రి వర్యులు షబ్బీర్ అలీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్ పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఇతర ముఖ్యనాయకులు పాల్గొంటారని జమీరోద్దిన్ అన్నారు 14 నఉదయం 11గంటలకు ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర నలుమూలల నుంచి ముస్లిం సోదరులు తరలిరావాలని ఆయన కోరారు

# బస్సు సౌకర్యాన్ని కల్పించాలి



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలానికి జిల్లా కేంద్రమైన హనుమకొండ నుండి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర ఉద్యమ నాయకులు దామెరకొండ కొమురయ్య అన్నారు. శాయంపేట మండలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, గతంలో హనుమకొండ పత్తిపాక, పరకాల వయ శాయంపేట వరంగల్ బస్సు సౌకర్యం ఉండేదని, ఆర్టీసీ ఆ సర్వీసులను నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆర్టీసీ అధికారులు నాయకులు వెంటనే స్పందించి ప్రజల సౌకర్యార్థం శాయంపేట మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని దామెరకొండ కొమురయ్య ఒక ప్రకటన ద్వారా కోరారు.

# వాటర్ పైప్ లైన్ మరామత్తు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**దయానంద్ నగర్ (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా)నేటిధాత్రి:** ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు గౌతంనగర్ 141 డివిజన్ పరిధిలోని దయనంద్ నగర్ లో జరుగుతున్న వాటర్ పైప్ లైన్ మరమ్మత్తుల పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ మేనేజర్ శ్రీనివాస్ తో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాము యాదవ్, దయానంద్ నగర్ కాలని వాసులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు

# చిన్నారులను ఆశీర్వదించిన సొంటి రెడ్డి



నెక్కొండ,నేటిధాత్రి: మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపం లో కక్కేల నాగయ్య మనవలు మనవరాళ్ల పంచ కట్టు సారీ ఫంక్షన్ కు టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రఘు, శ్రీనివాస్ ,యూత్ నాయకులు రావుల మైపాల్ రెడ్డి ,జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ,బండి శివకుమార్, ప్రశాంత్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.



www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నేటిధాత్రి
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
నేటిధాత్రి
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

# గర్భం దాల్చక ముందే జన్యుపరమైన పరీక్షలు చేసే వీలుందా ? లాభాలేమిటి ?



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): ఒక శిశువు జన్మించినప్పుడు, తల్లి మరియు తండ్రి నుండి రెండు జతల జన్యువులను కలిగి ఉంటుంది. తల్లిదండ్రుల జన్యువుల కలయిక బిడ్డ రూపాన్ని మరియు వ్యక్తిత్వాన్ని సైతం నిర్ణయిస్తుంది. అంతేకాకుండా తల్లిదండ్రుల నుండి పిల్లలు కొన్ని జన్యుసంబంధ రుగ్మతలను సైతం పొందుతుంటారు.జన్యుపరమైన రుగ్మతలు, ఉత్పరివర్తనలు లేదా జన్యువులలో కలిగే అసాధారణ మార్పుల వలన సంభవిస్తాయి. ఈ మార్పులు కణాల వృద్ధాప్యం లేదా నిర్దిష్ట రసాయన చర్యలకి గురవుతాయి. కొన్ని జన్యుపరమైన లోపాలు కుటుంబంలో తరతరాలుగా సంక్రమిస్తూ ఉంటాయి.మీరు కుటుంబంలో జన్యుపరమైన రుగ్మతలను కలిగి ఉంటే, మీ శిశువుకు కూడా వారసత్వంగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. అదేక్రమంలో మీ భాగస్వామి కుటుంబంలో కూడా జన్యుపరమైన రుగ్మతలు ఉంటే, అవకాశాలు మరింత పెరుగుతాయి.కానీ, మీ భాగస్వామి లేదా మీశరీరంలోని జన్యువుల్లో పరివర్తన చెందిన జన్యువులు పునరుద్ధరించబడడం లేదా పునఃపంపిణీ కావచ్చు, క్రమంగా ఈ జన్యుసంక్రమణ వ్యాధులు శిశువుకు వస్తాయో లేదో తెలుసుకోవడం కష్టతరంగా ఉంటాయి. కావున జన్యుపరీక్షలు ప్రధానంగా చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంటుంది. ముఖ్యంగా తరాలతరబడి తమతమ కులాలలోనే పెళ్ళిళ్ళు చేసుకుంటున్న వారిలో ఈ జన్యు సంబంధమైన రోగాలు అధికంగా ఉంటున్నట్లు అనేక నివేదికలు కూడా తేల్చాయి. క్రమంగా జన్యుపరమైన పరీక్షలు చేసుకుని పెళ్ళిళ్ళకు సిద్ధపడాల్సిన దుస్థితిలో ఉన్నాం. ఈ సమస్య గురించి మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా ? అయితే ఈవ్యాసం చూడండి.గర్భం దాల్చక ముందే జన్యుపరమైన పరీక్షలు చేసే వీలుందా ? లాభాలేమిటి ?అసలేమిటీ జన్యుపరీక్ష ? అసలేమిటీ జన్యుపరీక్ష ?జన్యు పరీక్ష హైదరాబాద్ (ఏ.ఎం.ఎస్) తల్లి మరియు తండ్రి ఇద్దరిలో జన్యువులలోని ఉత్పరివర్తనాలను కనుగొనే ఒక వైద్య పరీక్ష. తల్లి లేదా తండ్రి నుండి వారసత్వంగా జన్మించిన శిశువు యొక్క జన్యు సంక్రమణ రోగాల అవకాశాలను నిర్ధారణ చేసుకోవటానికి, ఉత్పరివర్తన చెందిన జన్యువుల ఆధిపత్యం లేదా పునఃపంపిణీ అయినట్లయితే, వీటిని గుర్తించడంలో ఈ పరీక్ష సహాయపడుతుంది.జన్యు సంక్రమణ వ్యాధులను ఎలా స్పష్టం చేస్తున్నాయి?తలసేమియా లేదా సికిల్ సెల్ డిసీజ్ వంటి కొన్ని జన్యు సంబంధిత వ్యాధులు ప్రాణాంతకమైన జన్యు వ్యాధులుగా ఉన్నాయి. మీరు లేదా మీ కుటుంబానికి ఏ ఇతర జన్యుపరమైన రుగ్మత కలిగిన చరిత్ర ఉన్న ఎడల, మీ శిశువుకు వారసత్వంగా సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.అయినప్పటికీ, జన్యువులతో ఉన్న ప్రధాన అంశం ఏమిటంటే, అవి ఆధిపత్య ధోరణి కలిగి ఉంటాయి లేదా పునరుజ్జీవనం చెందుతుంటాయి. మీరు ఒక జన్యువ్యాధికి గురవకుండా, లేదా కుటుంబంలో జన్యుసంక్రమణ రోగాల చరిత్రను కలిగి ఉండకపోయినా, మీరు దాని క్యారియర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్రమంగా మీ శిశువులకు జన్యు సంక్రమణ రోగాలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఒకే కులాలలో వివాహాలు జరిగే వారిలో, ఈ సమస్య అధికంగా తలెత్తుతున్నట్లు కొన్ని పరిశోధనల నివేదిక.(హైదరాబాద్ ఆధారిత సెల్యులర్ %డ%మాలిక్యులర్ బయాలజీ(%జజవీదీ%)వారు సైంటిఫిక్ జర్నల్ నేచర్ జెనెటిక్స్ విభాగంలో చెప్పిన %ణచీూ% పరీక్షల వివరాల ప్రకారం.)అంతేకాక, మీ జన్యుసంబంధ చరిత్రలో భాగంగా సమస్యాత్మక జన్యువులను కలిగి ఉండి, మీ భాగస్వామికి అటువంటి జన్యుపరమైన రుగ్మతల చరిత్రను కలిగి ఉండకపోయినా కూడా, ఆధిపత్య జన్యువులు శిశువుకు సంక్రమించే అవకాశాలు ఉన్నాయి. కావున పరీక్షలు తప్పనిసరిగా చేయవలసి ఉంటుంది.ఈ జన్యు పరీక్షలు, శిశువుకు జన్యు సంక్రమణ రోగాల ప్రభావాల గురించిన వివరాలను పూర్తిస్థాయిలో అందిస్తాయి. క్రమంగా పరిస్థితులను అనుసరించి జాగ్రత్తలు తీసుకుని, శిశువులకు సోకకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పబడింది. కొంతమంది అయితే, జన్యు సంక్రమణ ప్రభావాల పరిస్థితులను అనుసరించి వివాహాలను కూడా దాటవేస్తున్నారు. కానీ అంత అవసరం లేదు, కొన్నిచర్యలు తీసుకోవడం ద్వారా పిల్లలకు సమస్యలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించబడింది. మీరు ఎప్పుడు జన్యు పరీక్షకు సూచించబడుతారు?మీ కుటుంబం లేదా మీ భాగస్వామి కుటుంబానికి, క్రింద చెప్పబడిన జన్యుపరమైన రుగ్మతల చరిత్ర ఉన్నట్లయితే, జన్యుపరీక్ష జరగాలని వైద్యులు సూచిస్తుంటారు. ముఖ్యంగా గర్భధారణ గురించిన ఆలోచనలు చేసే వారికి, మరియు వివాహానికి పూర్వ పరీక్షలను సంకల్పించిన వారికి సూచించబడుతుంది.- రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్- ఉదరకుహర వ్యాధి- మాక్యులర్ డీజనరేషన్- బైపోలార్ డిజార్డర్- ఊబకాయం- పార్కిన్సన్స్ వ్యాధి- సిస్టిక్ ఫైబ్రోసిస్- టే-సాక్స్ వ్యాధి జన్యుపరీక్ష ప్రయోజనాలు మరియు ప్రతికూలతలు :జన్యు పరీక్షలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. కుటుంబాలలో జన్యుపరమైన వ్యాధులతో బాధపడుతున్న వారి పిల్లలకు ఈ సమస్యలు ప్రభావితం కాకుండా చర్యలు తీసుకోవడంలో, మరియు పూర్తిస్థాయిలో వివరాలు తెలుసుకునేందుకు, మరియు చికిత్సా పద్ధతులు అవలంభించవలసిన విధానాలను అవగాహన చేసుకోవడంలో ఉత్తమంగా సహాయం చేస్తాయి. క్రమంగా తమ భావితరాలకు రోగాలను అందివ్వకుండా, వారిని కాపాడగలుగుతారు.పుట్టుకతో వచ్చే జన్యు సంక్రమణల క్యారియర్, భాగస్వాముల లేదా మీ శరీరంలో ఉన్నట్లు నిర్ధారణగావింపబడితే, భవిష్యత్తులో పిల్లల మానసిక శారీరిక పెరుగుదల అభివృద్ధి స్థితిని నిర్ధారించడానికి ఈ జన్యు పరీక్షలు దోహదం చేస్తాయి. సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా వారి జీవితాలను కాపాడవచ్చు. ఈ చర్యలు, గర్భధారణ ముందు నుండి శిశువు పుట్టిన తర్వాత కూడా అవలంభించేలా ఉంటాయి. మరొక వైపు, జన్యు పరీక్షలు కూడా స్వంత పరిమితులను కలిగి ఉంటుంది.జన్యు పరీక్షకు సంబంధించిన అతి పెద్ద ఆందోళన, విచారం. తమ పిల్లలు జన్యు సంబంధిత వ్యాధికి గురవుతారని తెలుసుకున్నప్పుడు అనేకమంది ప్రజలు మనోవేదనకు గురవుతున్నారని చెప్పబడింది. ఇది వారి మానసిక పరిస్థితుల మీద దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంటుంది.జన్యు పరీక్ష ఫలితాలు కుటుంబాలలో ఉద్రిక్తతలు సృష్టించవచ్చు. విశాల దృక్పథం లేకపోవడం, పరిస్థితులను అర్థం చేసుకోకపోవడం కూడా కారణమే. ఈ జన్యు పరీక్షలు సంభావ్య కుటుంబ రహస్యాలు, మరియు పరిస్థితులను బహిర్గతం చేయవచ్చు.మరియు కొన్ని ప్రత్యేక సందర్భాలలో పరీక్షలకు భిన్నంగా ఫలితాలు ఉండే అవకాశాలు కూడా ఉన్నాయి.జన్యు పరీక్షలు జరిగే ముందు, మానసిక మరియు శారీరక సమస్యలను అర్థం చేసుకోవడం ముఖ్యం. అలాగే, పాసిటివ్ రిసల్ట్ వచ్చినంత మాత్రాన, అదేమీ జీవితాలకు ముగింపు కాదు. సమస్య తెలుసుకోవడం ద్వారా, పరిస్థితులను అనుసరించి చికిత్స తీసుకుని పిల్లలకు సమస్యలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని మరువకండి.

# ఆ మొక్క ఆయుర్వేదానికే రారాజు



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్):కింగ్ ఆఫ్ ఆయుర్వేద అని అనేకమంది ప్రముఖంగా పిలుచుకొనే ఔషధ మొక్క పేరు అశ్వగంధ. వైద్యపరంగా అశ్వగంధ లేహ్యం గురించి తెలియనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. కండరాల వ్యాధులకు ఎంతో ఉపశమనం కలిగించే మహా ఔషధం అశ్వగంధమని ఆయుర్వేద వైద్యులు అంటూ ఉంటారు. ఈ క్రమంలో అశ్వగంధ గురించి మనం కూడా కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుందాం..లితెలుగులో అశ్వగంధను పెన్నేరుగడ్డ , పన్నీరు, పులివేంద్రం, వాజిగంధి అని రకరకాల పేర్లతో పిలుస్తుంటారు.లిమనుషులు కోల్పోయే జ్ఞాపకశక్తిని తిరిగి ప్రసాదించే గుణం అశ్వగంధకి ఉందని శాస్త్రం చెబుతోంది.లిఅశ్వగంధారిష్టం, అశ్వగంధాది లేహ్యం, అశ్వగంధి లక్సడి అనే పేర్లతో అశ్వగంధం ద్వారా తయారయ్యే రకరకాలు ఉత్పత్తులు నేడు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. లియాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే అశ్వగంధంలో తెల్ల రక్తకణాలను బ్యాలెన్స్ చేసే శక్తి కూడా ఉంది.లిఅశ్వగంధం వేర్లను పొడిచేసి చేసి పాలలో కలుపుకొని తాగితే అన్ని రకాల నొప్పులు నయం అవుతాయని అంటుంటారు.లిఅశ్వగంధంతో చాలామంది టీ కూడా తయారుచేసుకుంటూ ఉంటారు. అశ్వగంధంతో తయారుచేసిన టీ తాగడం వల్ల మెదడులో నాడీసంబంధిత ప్రసరణ మెరుగుపడుతుందటలిగర్భిణీ స్త్రీల శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా అశ్వగంధం ప్రధాన పాత్ర పోషిస్తుందని అంటారు.లికంటిశుక్లాల ద్వారా కలిగే సమస్యలను కూడా అశ్వగంధం తగ్గిస్తుందని కొన్ని ఆయుర్వేద గ్రంధాలు చెబుతున్నాయి.లినాడీ వ్యవస్థను పునరుద్దరచడానికి, నాడీ సంబంధిత వ్యాధులను తగ్గుముఖం పట్టించడానికి అశ్వగంధం ఎంతో ఉపయోగపడుతుంది.లిహెర్బల్స్‌లో డేటాలో రారాజు స్థానాన్ని ఆక్రమించిన అశ్వగంధ మూలికలను చూర్ణం చేసుకొని తాగడం వల్ల శరీరం ఉల్లాసవంతంగా ఉంటుందని కూడా చెబుతూ ఉంటారు.

# ఆరు రోజుల్లో.. బట్టతలకు చెక్!



హైదరాబాద్, (ఏ.ఎం.ఎన్): జుట్టు రాలిపోతుందా..? బట్టతల వచ్చేలా ఉందని బాధపడుతున్నారా..? ఈ సమస్య నుంచి బయట పడేదెలా అని ఆలోచిస్తున్నారా..? ఇదిగో ఓ నూతన పరిశోధన మీకో పరిష్కారాన్ని సూచిస్తోంది. గంధపు చెక్క నూనెను మాడు మీద మెల్లగా రాయడం వల్ల ప్రయోజనం చేకూరుతుందట. చందనపు నూనె రాయడం వల్ల కేవలం ఆరు రోజుల్లోనే జుట్టు పెరుగడాన్ని జర్మన్ పరిశోధకులు గుర్తించారు. తల మీది చర్మం కణజాలాన్ని పరీక్షించగా ఈ విషయం తెలిసింది.చందనపు చెక్క నూనెలోని సువాసన పట్ల జుట్టు కుదుళ్లలోని వానన గ్రాహకాలు స్పందిస్తున్నాయని, దీని వల్ల జుట్టుకు అందుతున్న ప్రోటీన్లు అధికం అవుతున్నాయని భావిస్తున్నారు.మనుషులతోపాటు జంతువులు ముక్కు ద్వారా వాసనను గుర్తిస్తాయని తెలిసిందే. కానీ జుట్టు, వీర్యంలోని గ్రాహకాలు కొన్ని సుగంధాల్లోని రసాయనాలను గుర్తించగలవు. శాండిల్‌వుడ్ ట్రీట్మెంట్ ద్వారా పాతికేళ్లలోపు వయసులోనే జుట్టు రాలిపోతోందని బాధపడుతున్న యువకులకు ప్రయోజనం చేకూరుతుందని పరిశోధకులు భావిస్తున్నారు.చందనం ప్రభావం వల్ల చర్మం మీదున్న కెరాటిన్ అనే ప్రోటీన్ వేగంగా ఉత్పత్తి అవుతుంది. ఫలితంగా గాయాలు త్వరగా మానిపోతాయి. జుట్టు కుదుళ్లలో ఉండే ఓఆర్2ఏటీ4 అనే వాసన గ్రాహకాలపై శాండలోర్ ప్రభావం వల్ల జుట్టు పెరుగుతుందని భావిస్తున్నారు.

# ఉపవాసంతో ఇవీ లాభాలు..

హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): అప్పుడప్పుడూ ఉపవాసాలు ఉండటం శరీరానికి మంచిదని చాలాకాలంగా తెలిసినప్పటికీ ఏ రకమైన మేళ్లు జరుగుతాయన్న అంశంపై మాత్రం పెద్దగా స్పష్టత లేదు. అయితే ఉపవాసంలో ఉన్నప్పుడు శరీరంలో ఉత్పత్తి అయ్యే కొన్ని అణువులు మన నాడీ వ్యవస్థకు జరిగే నష్టాన్ని తగ్గిస్తూంటుందని జార్జియా స్టేట్ యూనివర్శిటీ శాస్త్రవేత్తల పరిశోధన ఒకటి స్పష్టం చేస్తోంది.
ఉపవాసం ఉన్నా, పిండిపదార్థాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకున్నా శరీరం చక్కెరలపై ఆధారపడకుండా శరీరంలో ఉండే కొవ్వులను కరిగించడం మొదలుపెడుతుంది. ఈ క్రమంలో శరీరంలో కీటోన్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. వీటిల్లో హైడ్రాక్సీబ్యూట్యరైట్ ఒకటి. ఈ కీటోన్లు కణ జీవితకాలాన్ని పెంచుతాయని డాక్టర్ మింగ్ హుయి ఝౌ చేసిన పరిశోధన చెబుతోంది. హైడ్రాక్సీబ్యూటరేట్ కీటోన్లు విభజన ప్రక్రియ ఆగిపోయిన నాడీ వ్యవస్థ కణాలూ మళ్లీ విభజితమయ్యేలా చేస్తాయని ఫలితంగా వృద్ధాప్య లక్షణాలు తక్కువ అవుతాయని వివరించారు. ఆహారం తీసుకున్నా ఇదే రకమైన ప్రభావం చూపగల పదార్థాన్ని కనుక్కోగలిగితే గుండెజబ్బులతోపాటు అల్జైమర్స్ వంటి జబ్బులను నివారించేందుకు, సమర్థమైన చికిత్స అందించేందుకు వీలేర్పడుతుందని అంచనా.

# తలనొప్పులలో ఎన్ని రకాలు ఉన్నాయో తెలుసా.మిమ్మల్ని వేదించే తలనొప్పి ఏ రకమో తెలుసుకోండి



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): ప్రపంచంలో ఎక్కువగా వేదించే సమస్యల్లో తలనొప్పి ఒకటి. తలనొప్పి అనేది ప్రతి ఒక్కరిని ఎప్పుడో ఒక అప్పుడు వేధిస్తూనే ఉంటుంది. తలనొప్పి అనేది ప్రతి ఒక్కరికి అనుభవంలోకి వస్తుంది. తలనొప్పులు అనేవి 8 రకాలు ఉన్నాయని నిపుణులు చెప్పుతున్నారు. ఇప్పుడు ఆ 8 రకాల తలనొప్పులు గురించి తెలుసుకుందాం.మైగ్రేన్ తలనొప్పిఈ తలనొప్పి వచ్చిందంటే తొందరగా తగ్గకుండా కొన్ని రోజుల పాటు అలానే ఉండిపోతుంది. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు మాత్రమే వస్తుంది. కొంతమందికి వాంతులు,వికారం కూడా ఉంటాయి.టెన్సన్ తలనొప్పిఈ తలనొప్పి తీవ్రమైన ఒత్తిడికి గురి అయినప్పుడు వస్తుంది. తల చుట్టూ తీవ్రమైన నొప్పి ఉంటుంది. సైనస్ తలనొప్పి ఈ తలనొప్పి ఉన్నప్పుడు కళ్ళ నొప్పులు,బుగ్గల నొప్పులు, తీవ్రమైన ఒత్తిడికి గురి అయినట్టు అనిపిస్తుంది. కొంత మందిలో పంటి నొప్పి ఉంటుంది. అలాగే కొన్ని వాసనలు పీల్చినప్పుడు ఇబ్బందులు ఏర్పడతాయి.థండర్ క్లాప్ తలనొప్పిఈ తలనొప్పి తీవ్రంగానూ,అకస్మాత్తుగా వస్తుంది. ఈ తలనొప్పి ఒక నిమిషం నుండి 5 నిమిషాల్లోపు తగ్గిపోతుంది. అయితే ఈ తలనొప్పిని చాలా ప్రమాదకరంగా భావించాలి. ఈ తలనొప్పి వచ్చినప్పుడు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలి. ఒక్కోసారి ప్రాణాంతకం కావచ్చు.క్లస్టర్ తలనొప్పిఈ తలనొప్పిలో ఒక కన్ను మాత్రమే నొప్పి పుదుతుంది. ఈ తలనొప్పి కారణంగా కన్ను ఎర్రబడి వాపు వస్తుంది. కంటి నుండి నీరు కారటం మరియు ముక్కు దిబ్బడ వంటి లక్షణాలు ఉంటాయి. ఈ నొప్పి వచ్చినప్పుడు పావు గంట నుండి మూడు గంటల వరకు ఉంటుంది. అలర్జీ తలనొప్పిఅలర్జీలు వచ్చినప్పుడు జలుబు,ముక్కు కారటం మరియు ఎక్కువగా తుమ్ములు వచ్చినప్పుడు ఈ తలనొప్పి వస్తుంది.ఏరోప్లేన్ తలనొప్పిఈ తలనొప్పి ప్రతి పది మందిలో ఒక్కరికి ఉంటుంది. గాలి ఒత్తిడిలో మార్పు కారణంగా ఈ తలనొప్పి వస్తుంది.శ్రమ తలనొప్పిఎక్కువగా శ్రమ చేసే వారిలో ఈ తలనొప్పి వస్తుంది. పనులు చేస్తున్నప్పుడు,వ్యాయామాలు చేస్తున్నప్పుడు ఈ తలనొప్పి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ తలనొప్పి 5 నిమిషాల వరకు ఉంటుంది. అయితే కొంతమందిలో మూడు రోజుల వరకు కూడా ఉండవచ్చు.

# ప్రతి ఇల్లాలు తప్పనిసరిగా తెలుసుకోవలసిన వంటింటి చిట్కాలు. మిస్ కాకుండా చూడండి



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): మనం సాధారణంగా ఇడ్లి పిండిని గ్రైండర్ లో రుబ్బుతూ ఉంటాం. గ్రైండర్ లో రుబ్బటం వలన పిండి బాగా పొంగి ఒదుగు వస్తుంది. కానీ గ్రైండర్ లేనివారు మిక్సీలో ఇడ్లి పిండిని రుబ్బుతూ ఉంటారు. అలాంటప్పుడు పిండి కాస్త ఒదుగు తగ్గుతుంది. మిక్సీలో రుబ్బినప్పుడు కూడా ఒదుగు బాగా వచ్చి పొంగాలంటే బాగా చల్లని నీటిని పోసి మిక్సీ చేయాలి. వానలు వచ్చాయంటే ఈగలు వచ్చేస్తూ ఉంటాయి. మనం వండిన అన్ని వంటకాల మీద వాలుతూ చికాకును తెప్పిస్తాయి. ఈగలను వదిలించుకోవడానికి ఒక అద్భుతమైన చిట్కా ఉంది. అది ఏమిటంటే కొన్ని పుదీనా ఆకులను కట్ చేసి ఈగలు ఉన్న ప్రదేశంలో పెట్టాలి. పుదీనా ఘాటుకి ఈగలు పారిపోతాయి. మనం ఫ్రిడ్జ్ లో ఎన్నో రకాలను పెడుతూ ఉంటాం. ఫ్రిడ్జ్ డోర్ ఓపెన్ చేసినప్పుడు ఒక రకమైన వాసన రావటాన్ని గమనిస్తాం. అయితే ఈ వాసన ఎలా పోతుందో అని కొంతమంది కంగారు పడుతూ ఉంటారు. అలాంటి వారు ఈ చిట్కా పాటించండి. ఒక నిమ్మకాయను కట్ చేసి ఫ్రిడ్జ్ లో మూల పెడితే ఫ్రిడ్జ్ లో ఉన్న చెడు వాసనలను పీల్చుకుంటుంది. దాంతో ఫ్రిడ్జ్ వాసన లేకుండా ఉంటుంది. చపాతీలను చేసి పిల్లలకు లంచ్ బాక్స్ లో పెడుతూ ఉంటాం. వాటిని పిల్లలు తినేసరికి గట్టిగా ఉండి తినటానికి చాలా కష్టంగా ఉంటుంది. చపాతీలు మెత్తగా మృదువుగా రావాలంటే చపాతీ పిండిని కలిపేటప్పుడు నీటికి బదులుగా గోరువెచ్చని పాలను ఉపయోగిస్తే చపాతీలు మెత్తగా,మృదువుగా వస్తాయి.పులిహోర,పలావ్,ఫ్రైడ్ రైస్ వంటివి తయారుచేసినప్పుడు అన్నం ముద్దగా లేకుండా పొడిపొడిగా ఉంటే బాగుంటుంది. అన్నం ఆలా పొడిగా రావాలంటే అన్నం వండేటప్పుడు ఒక స్పూన్ నెయ్యి లేదా నూనె వేస్తె అన్నం ముద్ద కాకుండా పొడిగా వస్తుంది. ఒక్కోసారి బియ్యం ఎక్కువగా కొనేస్తూ ఉంటాం. అలాంటప్పుడు బియ్యం పురుగు పడుతుంది. ఈ సమస్య చాలా మందికి ఉంటుంది. ఈ సమస్యకు సులువైన చిట్కా ఉంది. అది ఏమిటంటే వేపాకులను ఎండబెట్టి పొడి చేసి మూట కట్టి బియ్యంలో వేయాలి. వేపాకులలో యాంటీ సెప్టిక్ గుణాలు ఉండుట వలన పురుగులు బియ్యంలోకి చేరవు. కందిపప్పు,మినపప్పు వంటి వాటికీ పురుగు పట్టకుండా ఉండాలంటే వాటిని నిల్వ ఉంచిన డబ్బాల కింద కొన్ని వేపాకులను ఉంచితే వేప వాసనకు పురుగులు రావు. మనం కొన్ని వంటలు లేదా స్వీట్స్ చేసినప్పుడు ఫుడ్ కలర్స్ వాడుతూ ఉంటాం. ఫుడ్ కలర్స్ ని వాడకుండా బీట్ రూట్ ని వాడవచ్చు. ఎలా అంటే బీట్ రూట్ ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి బాగా ఎండబెట్టి పొడి చేసి ఉంచుకోవాలి. ఫుడ్ కలర్ వాడవలసి వచ్చినప్పుడు ఈ బీట్ రూట్ పొడిని వాడితే సరిపోతుంది. బీట్ రూట్ పొడి వాడటం వలన మనము చేసే వంటకు రంగు మరియు ఆరోగ్యపరంగా కూడా మంచి ప్రయోజనం ఉంటుంది.

# పునుగులు



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): చిటపట చినుకులు పడుతూ ఉంటే తినడానికి మిరపకాయబజ్జీలే కాదండి పునుగులు కూడా చాలా బాగుంటాయి. ఇవి చేసుకోవడం చాలా సులువు. అలాగే ఎక్కువ సమయం కూడా తీసుకోవు. ఇవి ఇడ్లి పిండితో కానీ దోశ పిండితో కానీ చేసుకోవచ్చు. చాలా మంది వీటిని సాయంకాలం పూట కాఫీ లేదా టీతో పాటు స్నాక్స్ లాగా తింటారు. కానీ ఇవి ఉదయంపూట టిఫిన్లకి కూడా బాగుంటాయి. మా ఇంట్లో ఇడ్లి లేదా దోశ పిండి ఉంటె, రెండు రోజులు ఇడ్లిలు ,దోశలు చేసాక బోర్ కొట్టకుండా ఆ పిండితో ఒక సారి ఊతప్పాలు, ఒక సారి పొంగణాలు, ఒక సారి పునుగులు చేస్తాను. ఇంక ఎక్కువ నాన్చకుండా పునుగులు ఎలా చెయ్యాలో చెప్పేస్తాను.కావలిసిన పదార్థాలు:ఇడ్లి లేదా దోశ పిండి: ఒకకప్పు

బొంబాయి రవ్వ: మూడుస్పూనులుబియ్యపు పిండి: మూడుస్పూనులుఉల్లిపాయ: ఒకటి, చిన్న ముక్కలుగాతరిగిపెట్టుకోవాలిపచ్చి మిర్చి: ఐదు లేకఆరుఅల్లం: ఒక చిన్న ముక్కకొత్తిమీర:కొద్దిగా తరిగిపెట్టుకోవాలివంట సోడా:చిటికెడుఉప్పు:తగినంతనూనె: వేయించుకోవడానికి సరిపడచేసుకునే పద్ధతి:ముందుగా అల్లం, పచ్చి మిర్చి రుబ్బి ఉంచుకోవాలి.

ఒక గిన్నెలో నూనె తప్ప, అన్ని పదార్థాలు తీసుకొని కలిపి పెట్టుకోవాలి. ఇడ్లి పిండిలో ముందుగానే ఉప్పు ఉంటుంది కాబట్టి, అన్ని పదార్థాలు వేసాక అవసరమైతే ఇంకొంచెం ఉప్పు వేసుకోవచ్చు. కావాలంటే కొంచెం నీళ్లు వేసి కలుపుకోవచ్చు. ఈ పిండి మరీ నీళ్ళగా ఉండకూడదు. ఎందుకంటే అప్పుడు పునుగులు చాలా నూనె పీల్చుకుంటాయి. అలా అని మరి గట్టిగా ఉండకూడదు. వేగడానికి చాలా టైం తీసుకుంటాయి. పకోడి పిండి మాదిరిగా ఉంటె చాలు. ఒక బాండీలో నూనె పోసి కాగనివ్వండి. నూనె కాగినాక కొంచెంగా పిండి వేసి వేయించి, రుచి చూసి కావాలంటే ఉప్పు, ఇంకా నీళ్లు కలుపుకోవచ్చు . ఇప్పుడు చేతిని కొంచెం తడి చేసుకొని చిన్న చిన్న ఉండలుగా నూనెలో వేసుకొని వేయించుకోండి. అవి బాగా ఎర్రగా వేయించుకొని మీకిష్టమైన చట్నీతో వడ్డించండి. నాకు పునుగులు పల్లి చట్నీతో తినడం ఇష్టం. పల్లీ చట్నీ చెయ్యడానికి, ఒక బాణలిలో నూనె లేకుండా పల్లీలు వేయించుకొని పక్కకు తీసిపెట్టుకోండి. అదే బాణలిలో కొంచెం నూనె వేడి చేసి, అందులో ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేయించుకొని, చల్లారాక పల్లీలు, ఉల్లిపాయ, పచ్చి మిర్చి, చింతపండు, ఉప్పు కలిపి రుబ్బుకోండి. తాలింపు పెట్టి చట్నీలో కలుపుకోండి. గమనిక:నేను మిగిలిన ఇడ్లి పిండితో చేసాను. కానీ చాలా మంది వీటికోసమని విడిగా బియ్యం లేదా ఇడ్లి రవ, మినపప్పు నానా బెట్టి చేస్తారు. కొలతలన్నీ మనం మామూలుగా ఇడ్లి, దోశకి నానాబోసినట్టే. అలా చేసేటట్టయితే కొంచెం పెసరపప్పు కూడా నానాబెట్టి పిండితో పాటు రుబ్బితే బాగా రుచిగా ఉంటాయి.పునుగుల పిండి ఎంత పులుస్తే అంత బాగుంటాయి.పచ్చి మిర్చి, అల్లం రుబ్బకుండా, కావాలంటే అల్లం తురుము, పచ్చి మిర్చి ముక్కలు పిండిలో కలుపుకోవచ్చు.మిగిలిన ఇడ్లి/దోశ పిండితో నేను ఏమేమి చేస్తానో చెప్పను కదా. మీరు ఇంకా ఏమన్నా వెరైటీస్ చేసేటట్టయితే దయచేసి తెలియచేయగలరు.

# పచ్చిబఠాణీ సూప్ తయారీ విధానం...



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్):కావలసిన పదార్థాలు:పచ్చిబఠాణి - ముప్పావు కప్పుఉల్లి తరుగు - పావు కప్పువెల్లుల్లి తరుగు - 1 స్పూన్‌నూనె - 2 స్పూన్స్‌ఉప్పు, మిరియాల పొడి -‍గినంతపుదీనా తరుగు - 1 స్పూన్‌క్యారెట్ తరుగు - 1 స్పూన్‌తయారీ విధానం:ముందుగా బాణలిలో నూనెను పోసి వేడయ్యాక ఉల్లిపాయ, వెల్లుల్లి తరుగును వేయించుకోవాలి. ఆ తరువాత పచ్చిబఠాణితో పాటు రెండు కప్పుల నీరు, ఉప్పు కలిపి మరిగించాలి. బఠాణి మెత్తబడ్డాక దించేయాలి. ఈ మిశ్రమం చల్లారిన తరువాత మిక్సీలో పేస్ట్‌లా తయారుచేసుకుని మరోసారి స్టౌవ్‌పై పెట్టి ఉప్పు, మిరియాలపొడి కలిపి కొద్దిసేపు మరిగించి దించేయాలి. అంతే... వేడివేడి పచ్చిబఠాణీ సూప్ రెడీ.

